PEOPLES DAIRY

# పీపుల్స్ డైరీ

RNI NO: TEL/TEL/2009/28544

విలువలతో కూడిన నిష్పక్షపాత జర్నలిజం

రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా వినూత్న శైలిలో దూసుకెళ్తూ, సంచలనాలకు కేరాఫ్‌గా మారిన 'పీపుల్స్‌డైరీ' దినపత్రికలో పనిచేయుటకు

మండలాలు, నియోజవర్గాల వారీగా విలేకరలు కావలెను

తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు ఉన్న అభ్యర్థులు క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి...

9493019044, 9618509859

పీపుల్స్ డైరీ

సంపుటి : 15 | Vol : 15
సంచిక : 46 | Issue : 46
Editor : KONDAPARTHI KIRAN
CELL:9493019044
కరీంనగర్, బుధవారం 18 జూన్ 2025
Karimnagar, Wednesday 18 June 2025
TELANGANA & ANDHRA PRADESH
పేజీలు : 08 | Pages : 08
వెల రూ : 4-00 | Price : 4-00

## వైఎస్ షర్మిల ఫోన్ కూడా ట్యాప్!

- ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనం..
- హైదరాబాద్ నుంచి సమాచారాన్ని జగన్‌కు చేరవేశారు
- షర్మిల సంచలన వ్యాఖ్యలు



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణలో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. ఈ వ్యవహారంలో రాజకీయ నేతలతో పాటు సినీ ప్రముఖులు, వ్యాపార వేత్తలు, హైకోర్టు న్యాయమూర్తుల వరకు అనేకమంది వ్యక్తులపై నిఘా పెట్టినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఇప్పటికే వెల్లడించింది. ఈ నేపథ్యంలో తాజాగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా ట్యాపింగ్ బాధితుల జాబితాలో ఉన్నట్లు సమాచారం. వైఎస్ షర్మిల ఫోన్లు ట్యాప్ చేయబడ్డాయన్న ఆరోపణలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా (మిగతా 2లో...)

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కసరత్తు

- అక్టోబర్ నెలాఖరులో బైపోల్ జరిగే ఛాన్స్
- సెప్టెంబర్‌లో విడుదల కానున్న నోటిఫికేషన్?
- ఏర్పాట్లు చేస్తున్న ఎన్నికల సంఘం
- పనులను వేగవంతం చేస్తున్న బల్దియా
- మాగంటి గోపీనాథ్ మరణంతో ఏర్పడిన ఖాళీ





పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణించడంతో అక్టోబర్ నెలాఖరులో ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది. సెప్టెంబర్ లో షెడ్యూల్ విడుదల కానుండగా, ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. జీహెచ్ఎంసీ ఎన్నికల విభాగానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది, బల్దియా పనులను వేగవంతం చేసింది. నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది, భద్రత కోసం కేంద్ర బలగాలను వినియోగించనున్నారు. తెలంగాణలో ఎక్కడ (మిగతా 2లో...)

## అండమాన్ ప్రాంతంలో చమురు నిక్షేపాలు



- భారత ఆర్థిక వ్యవస్థకు దన్ను
- 1,84,440 కోట్ల లీటర్ల ముడి చమురు నిల్వలు ఉండొచ్చని అంచనా
- వెలికితీయడం భారీ ఖర్చుతో కూడుకున్న పని
- అత్యాధునిక సాంకేతికత అవసరం

పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : అండమాన్ అండ్ నికోబార్ సముద్రంలో గయానా తరహా చమురు నిక్షేపాలను ఉన్నాయని భారత్ కనుగొంది. సుమారు 184,440 కోట్ల లీటర్ల ముడి చమురు నిల్వలు ఉండవచ్చని భారత పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి వెల్లడించారు. దీని కోసం ప్రభుత్వ రంగ సంస్థలైన ఆయిల్ ఇండియా, ఓఎన్జీసీ అక్కడ చమురు, సహజ వాయువు కోసం ఆ సముద్రంలో తవ్వకాలు జరుపుతున్నాయి. గయానాలో కనుగోన్నంత పెద్ద మొత్తంలోనే.. (మిగతా 2లో...)

## కారణం అదేనా...?

- అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై మరో అప్డేట్
- ప్రమాద సమయంలో మోహరించిన ర్యామ్ ఎయిర్ టర్బైన్ (ర్యాట్ )
- మూడు సందర్భాల్లో మాత్రమే ర్యాట్ ఓపెన్ అవుతుందట
- డ్యూయల్ ఇంజన్ వైఫల్యాలే కారణమా?
- పక్షులు ఒకేసారి రెండు ఇంజిన్లను ఢీకొట్టడం అసాధ్యం
- అంచనాకు వస్తున్న ఉన్నతస్థాయి అధికారులు



పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : భారతదేశ చరిత్రలోనే అత్యంత ఘోరమైన విమాన ప్రమాదంగా గతవారం అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో కొత్త ఆధారాలు బయటికి వచ్చాయి. ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన వెంటనే బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానం కూలిపోవడానికి గల కారణాలపై ముమ్మరంగా దర్యాప్తు జరుగుతోంది. విమానంలోని ర్యాట్ (ర్యామ్ ఎయిర్ టర్బైన్)ను మోహరించినట్లు క్లియరర్ ఆడియో, వీడియోల ద్వారా అర్థం అవుతోంది. సాధారణంగా విమానంలోని రెండు ఇంజిన్లు ఒకేసారి ఫెయిల్ అయినపుడు.. లేదా విమానంలోని ఎలక్ట్రికల్ వ్యవస్థ, హైడ్రాలిక్ వ్యవస్థలు పనిచేయకపోయినపుడు.. ఈ ర్యాట్ దానంతట అదే ఆటోమేటిక్‌గా ఓపెన్ అవుతుంది. అయితే అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానానికి సంబంధించి వైరల్ అవుతున్న వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. (మిగతా 2లో...)

## నల్గొండ జిల్లా కలెక్టర్ ఫేస్‌బుక్ అకౌంట్ హ్యాక్..!



పీపుల్స్‌డైరీ–నల్గొండ : నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్‌కు గురైనట్లు తెలుస్తోంది. సైబర్ నేరగాళ్లు ఉన్నతాధికారుల వివరాలు, ఫోటోలు వాడి నకిలీ ఖాతాలు సృష్టించి డబ్బులు అడుగుతున్నారు. గతంలోనూ మహిళా కలెక్టర్ ఖాతా ఇలాగే హ్యాక్ అయింది. కలెక్టరేట్ అధికారులు ఆ ఐడీతో సంబంధం లేదని స్పష్టం చేశారు. పోలీసులు అధికారులు, సామాన్య ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. డబ్బు పంపమని అడిగితే వారికి ఫోన్ చేసి ధ్రువీకరించుకోవడం మంచి పద్ధతి అని పోలీసులు సూచిస్తున్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరగాళ్ల ఆగడాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. (మిగతా 2లో...)

## దొంగకు నిద్రొచ్చింది...

- ఏటీఎం బద్దలు కొట్టలేక నిద్రపోయిన దొంగ
- చందానగర్‌లో ఏటీఎం చోరీకి యత్నం..
- ఈ దొంగ చేసిన పనికి నవ్వాగదు..!
- బ్యాంకు సిబ్బంది అప్రమత్తతతో సీన్ రివర్స్
- పోలీసులు ఎంట్రీ ఇచ్చి నిద్రమత్తు వదిలించారుగా...



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : కొందరు దొంగలు చేసే పనులు హాస్యాస్పదంగా, విస్తుపోయేలా ఉంటాయి. దొంగలందరూ సినిమాల్లో చూపించినంత తెలివైనవారు కాదు. కొన్నిసార్లు వారి చేష్టలు నవ్వు తెప్పిస్తాయి. పోలీసులు, ప్రజలను ఆశ్చర్యపరిచే అలాంటి చిత్ర విచిత్రమైన దొంగతనాలు గతంలో చాలానే జరిగాయి. తాజాగా హైదరాబాద్ చందానగర్‌లో అటువంటి దొంగతనమే జరిగింది. ఏటీఎం సెంటర్‌లో చోరీకి వచ్చిన ఓ దొంగ.. రాబరీకి విఫలయత్నం చేసి అక్కడే కునుకు తీశాడు. కట్ చేస్తే సీన్‌లోకి పోలీసులు ఎంట్రీ కాగా.. మనోడు బిక్కమొహం వేసుకొని ఈజీగా దొరికిపోయాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన (మిగతా 2లో...)

## ఎయిర్ ఇండియాలో కొంటెతనం



- వరుస షాక్‌లతో ప్రయాణీకుల బెంబేలు
- తాజాగా మరో రెండు విమానాల్లో సాంకేతిక సమస్యలు

2లో

## మందుబాబులకు పోటీగా మందుభామలు

- పలు రాష్ట్రాల్లో మేము సైతం అంటున్న మహిళలు
- గణనీయంగా పెరుగుతున్న మందుకొడుతున్న అతివల సంఖ్య
- మహిళల మద్యం వినియోగం అధికంగా ఉన్న రాష్ట్రాలివే...
- నాలుగో స్థానంలో తెలంగాణ

పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ : అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా దూసుకెళ్తున్న మహిళలు ఇక ఆ విషయంలో కూడా గట్టి పోటీనే ఇస్తున్నారు. ఇంతకీ ఏ విషయంలో అనే డౌట్ వస్తుందా? కొన్ని రాష్ట్రాల్లో మందు కొట్టడంలో కూడా తామేం తక్కువ కాదనే విషయాన్ని నిరూపిస్తున్నారు మహిళలు... వివరాల్లోకి వెళ్తే... "మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం" మద్యం బాటిళ్లపై ఈ హెచ్చరికను మనం చూడొచ్చు. ఆరోగ్యం పరంగా, సామాజికంగా, (మిగతా 2లో...)



# కారణం అదేనా...?



(మొదటి పేజీ తరువాయి)

జూన్ 12వ తేదీన జరిగిన ఈ విమాన ప్రమాదానికి సంబంధించిన వీడియో, ఆడియో ఫుటేజ్‌లలో ర్యామ్ ఎయిర్ టర్బైన్ మోహరించినట్లు కనిపిస్తోంది. ఈ ర్యాట్ అనేది ఒక చిన్న ప్రొపెల్లర్ లాంటి పరికరం. ఇది రెండు ఇంజిన్‌లు విఫలమైనప్పుడు లేదా మొత్తం ఎలక్ట్రానిక్ లేదా హైడ్రాలిక్ వైఫల్యం సంభవించినప్పుడు ఆటోమేటిక్‌గా బయటికి వస్తుంది. విమానం జెట్ ఇంజిన్‌ల శబ్దం లేకపోవడంతో.. ర్యాట్‌కు స్పందించిన ప్రత్యేకమైన హై పిచ్ సౌండ్ ఆడియోలో స్పష్టంగా వినిపిస్తోంది. ఆ వీడియోలో విమానాన్ని టేకాఫ్ చేసేందుకు ప్రయత్నించగా.. అది విఫలమై వేగంగా కిందకి దిగడం కూడా కనిపిస్తుంది.

**ర్యాట్ మోహరించడానికి మూడు ప్రధాన కారణాలు**

గాలి వేగాన్ని ఉపయోగించి ఈ ర్యామ్ ఎయిర్ టర్బైన్ అత్యవసర శక్తిని ఉత్పత్తి చేస్తుంది. ఇది 3 సమయాల్లో ఆటోమేటిక్‌గా ఓపెన్ అవుతుంది. విమానం రెండు ఇంజిన్‌లు ఫెయిల్ అయినపుడు.. విమానంలో ఎలక్ట్రానిక్ వైఫల్యం సంభవించినపుడు.. విమానం హైడ్రాలిక్స్ ఫెయిల్ అయినపుడు ఈ ర్యాట్ ఓపెన్ అవుతుంది. అయితే ఆ వీడియో బయటికి వచ్చిన రోజే.. ఆ విమానంలో రెండు ఇంజిన్లు పాడయ్యాయని అనుమానం వ్యక్తం చేసినట్లు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సీనియర్ పైలట్, విమానయాన నిపుణుడు కెప్టెన్ ఎహ్సాన్ ఖలీద్ వెల్లడించారు. విమానం అకస్మాత్తుగా తిరగడం జరగలేదని, పక్షులు ఒకేసారి రెండు ఇంజిన్‌లను ఢీకొట్టడం దాదాపు అసాధ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రమాదానికి కారణం విమానంలోని డ్యూయల్ ఇంజిన్ వైఫల్యం అని దాదాపు అందరు అంచనా వేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి కూడా ప్రమాద సమయంలో ఒక శబ్దం వినిపించిందని.. అది ర్యాట్ మోహరింపు అయి ఉండవచ్చని పేర్కొన్నారు. ఒక ఇంజిన్ వేగంగా తిరగడం.. ప్రొపెల్లర్ తిరగడం, వేగం పుంజుకోవడం అయి ఉండవచ్చని తెలిపారు. రెడ్, బ్లూ కలర్ లైట్లను ఆ వ్యక్తి చూశాడని.. అది అత్యవసర శక్తిని అందించేందుకు, ఎమర్జెన్సీ లైట్లు ఆన్ కావడం అయి ఉండవచ్చని కెప్టెన్ ఎహ్సాన్ ఖలీద్ వివరించారు.

కొన్ని పరిస్థితుల్లో ఎలక్ట్రికల్ వైఫల్యం ఇంజిన్‌లు ఆగిపోవడానికి దారితీస్తుందని ఖలీద్ తెలిపారు. ఒకేసారి రెండు ఇంజిన్‌లు ఆగిపోయాయని.. వాటి మధ్య రెండు సెకన్ల తేడా ఉన్నా.. ఎడమ లేదా కుడి వైపునకు ఉండేదని పేర్కొన్నారు. ఇంజిన్లు ఆగిపోవడానికి సాఫ్ట్‌వేర్ పనిచేయకపోవడం వల్ల మాత్రమే జరిగి ఉండవచ్చని అంచనా వేశారు. అది సెన్సార్ల నుంచి తప్పుడు సిగ్నల్ ద్వారా అమలు చేయబడిందని.. దానికి ఎలక్ట్రికల్ వైఫల్యం కారణం అయి ఉండవచ్చని చెప్పారు.

ఎయిర్‌స్పేస్ ప్రొఫెసర్ డా. ఆదిత్య పరాంజపే కూడా ఈ ఆధారాలు రెండు ఇంజిన్‌లు విమానానికి థ్రస్ట్‌ను అందించడంలో ఫెయిల్ అయ్యాయని సూచిస్తున్నాయని వెల్లడించారు. విమానాలు ఒక ఇంజిన్ ఫెయిల్ అయి.. ఒకే ఇంజిన్ పనిచేసినప్పుడు కూడా ప్రయాణించేలా తయారు చేయబడి ఉంటాయని.. దీన్ని వన్ ఇంజిన్ అవుట్ క్లైంబ్ అని పిలుస్తారని చెప్పారు. కానీ ఇక్కడ రెండు ఇంజిన్లు పనిచేయలేదని పేర్కొన్నారు. ఈ ఘటనలో 10 మంది ఎయిరిండియా సిబ్బంది, ఇద్దరు పైలట్లు సహా విమానంలో 242 మంది ప్రయాణికులు ఉండగా.. అందులో బ్రిటీష్ ఇండియన్ అయిన 40 ఏళ్ల విశ్వాస్ కుమార్ రమేష్ ఒక్కరే ప్రాణాలతో బయటికి వచ్చారు. ఇక ఆ విమానం మెడికల్ కాలేజీ బిల్డింగ్‌పై కూలడంతో అక్కడ మరో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. విమానం కూలడానికి పక్షులు ఢీకొనడమే ప్రాథమిక కారణమని తొలుత అంతా అనుమానం వ్యక్తం చేశారు, అయితే రన్‌వేపై పక్షుల మృతదేహాలు ఏవీ లభించకపోవడం, అందుబాటులో ఉన్న 2 వీడియోల్లో ఇంజిన్‌ల చుట్టూ ఎటువంటి మంటలు, నిప్పు రవ్వలు, పొగ లేదా శిథిలాలు కనిపించకపోవడంతో పక్షులు ఢీకొనలేదని అర్థం అవుతోంది. దీనిపై ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది.



# అండమాన్ ప్రాంతంలో చమురు నిక్షేపాలు

(మొదటి పేజీ తరువాయి)

అండమాన్ ప్రాంతంలో కూడా చమురు నిక్షేపాలు ఉన్నాయని.. అవి భారతదేశ ఆర్థిక వ్యవస్థను 3.7 ట్రిలియన్ల డాలర్ల నుంచి 20 ట్రిలియన్ల డాలర్ల వరకు విస్తరించడంలో సహాయపడుతాయని హర్దీప్ సింగ్ తెలిపారు. కానీ అక్కడ చమురు నిల్వలను వెలికి తీయడం.. భారీ ఖర్చుతో కూడుకున్న పని అని ఆయన అన్నారు. ఒక్కో బావి తవ్వడానికి దాదాపు రూ.850 కోట్లు ఖర్చవుతుందని.. గయానాలో కూడా కొత్త చమురు నిక్షేపాల కోసం 44 బావులు తవ్వాల్సి వచ్చిందని.. దానికోసం అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించారన్నారు హర్దీప్ సింగ్. అక్కడ ఒక్కో బావికి 10 కోట్ల డాలర్ల వరకు ఖర్చు చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో ఓఎన్‌జీసీ చమురు, గ్యాస్ నిక్షేపాల కోసం రూ.37,000 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో ఎక్కువ భాగం అండమాన్, నికోబార్ సముద్ర జలాల్లో బావుల తవ్వకానికి ఉపయోగించారు. అండమాన్ సముద్రంలో దాదాపు రెండు లక్షల కోట్ల లీటర్ల చమురు నిక్షేపాలు ఉన్నాయని అంచనా వేస్తోంది కేంద్రం. ఇది సుమారు 1,160 కోట్ల బ్యారెళ్లకు సమానం. గయానాలో కూడా ఇంతే మొత్తంలో చమురు నిక్షేపాలను వెలికి తీశారు. అక్కడ హెస్ కార్పొరేషన్, చైనాకు చెందిన సీఎన్‌ఓఓసీ కంపెనీలు ఈ నిక్షేపాలను కనుగొన్నాయి. దీంతో గయానా ప్రపంచంలోనే 17వ అతిపెద్ద చమురు నిక్షేపాలు కలిగిన దేశంగా అవతరించింది.

# నల్గొండ జిల్లా కలెక్టర్ ఫేస్‌బుక్ అకౌంట్ హ్యాక్..!

(మొదటి పేజీ తరువాయి)




ఉన్నతాధికారుల వ్యక్తిగత సమాచారాన్ని.. ముఖ్యంగా వారి సోషల్ మీడియా అకౌంట్లే లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా.. నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అధికారిక ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్‌కు గురికావడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఇలాంటి పలు ఘటనలు వెలుగులోకి రాగా.. అధికారులు, సామాన్య ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని పోలీసులు తీవ్రంగా సూచిస్తున్నారు.

సైబర్ మోసగాళ్లు ఉన్నతాధికారుల గౌరవనీయమైన స్థానాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. వారి నిజమైన ఫేస్‌బుక్ ఖాతాల నుంచి వ్యక్తిగత చిత్రాలు, చిరునామాలు, ఇతర వివరాలను సేకరించి.. వాటితో నకిలీ ప్రొఫైల్‌లను సృష్టిస్తున్నారు. ఈ ఫేక్ అకౌంట్లను ఉపయోగించి.. ఆ అధికారుల స్నేహితులు, బంధువులు, ఇతర పరిచయస్తులకు అత్యవసర నిధుల కోసం అభ్యర్థనలు పంపుతున్నారు. 'అత్యవసర చికిత్స', 'ఆర్థిక ఇబ్బందులు' వంటి అబద్ధాలు చెప్పి డబ్బులు పంపమని కోరుతున్నారు. నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాటి విషయంలోనూ ఇదే ధోరణి కనిపించింది. ఆమె ఖాతా హ్యాక్ అయిన విషయం కలెక్టరేట్ అధికారుల దృష్టికి వెళ్ళగా.. ఆ ఐడీతో తమకు ఎలాంటి సంబంధం లేదని వారు వెంటనే స్పష్టం చేశారు. నకిలీ ఖాతాను గుర్తించి వెంటనే నివేదించారు. గతంలో కూడా నల్గొండ జిల్లాలో పనిచేసిన ఒక మహిళా కలెక్టర్ ఫేస్‌బుక్ ఐడీ ఇలాగే హ్యాక్ చేయబడిందని అధికారులు గుర్తుచేస్తున్నారు. ఇది సైబర్ నేరగాళ్లు ప్రముఖ వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవడం ఎంత సాధారణంగా మారిందో తెలియజేస్తుంది. ఈ మోసగాళ్లు కేవలం డబ్బులు దొంగిలించడమే కాకుండా.. సదరు అధికారి ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం కూడా చేస్తుంటారు. ప్రజలు, ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉండే వారు.. ఇలాంటి అభ్యర్థనలు వచ్చినప్పుడు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పోలీసులు పదేపదే సూచిస్తున్నారు.

# దొంగకు నిద్రొచ్చింది...

(మొదటి పేజీ తరువాయి)

వివరాల్లోకి వెళితే.. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత నల్లగండ్ల శుభం హొటల్ సమీపంలో ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఏటీఎం కేంద్రంలోకి ఓ అజ్ఞాత వ్యక్తి ప్రవేశించాడు. తన వద్ద ఉన్న పదునైన ఆయుధాలతో ఏటీఎంను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించాడు. కిందా మీద పడినా.. ఏటీఎం ఓపెన్ కాలేదు. చెమటలు చిందించినా.. ఉపయోగం లేకుండా పోయింది. దీంతో అలసిపోయిన దొంగ.. ఇక నా వల్ల కాదంటూ అక్కడే కునుకు తీశాడు. అయితే ఏటీఎం సెంటర్‌లో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా ముంబైలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రధాన కార్యాలయానికి అలర్ట్ వెళ్లింది. దీంతో బ్యాంకు సిబ్బంది చందానగర్ పోలీసులను అప్రమత్తం చేశారు. హుటాహుటిన ఏటీఎం వద్దకు చేరుకున్న పోలీసులు తలుపు తెరిచి చూశారు. అక్కడ దొంగ గారు హాయిగా నిద్రపోవటం చూసి నవ్వాపుకోలేకపోయారు. దొంగతనానికి వచ్చి నిద్రపోతున్నావేంట్రా అని తట్టి లేపారు. పోలీసులను చూసిన సదరు దొంగ బిక్కమోహం వేసుకొని షాక్‌కు గురయ్యారు. అయితే ఆ సమయంలో అతడు మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అతడు నిజంగానే దొంగతననాకి వచ్చాడా..? ఎక్కడి నుంచి వచ్చాడు..? తదితర వివరాలు సేకరిస్తున్నారు. ఏదేమైనా ఈ ఘటన మాత్రం పోలీసులకు ఒక పెద్ద తలనొప్పిని తగ్గించి, కాస్త వినోదాన్ని పంచింది. దొంగతనం చేయలేకపోయినా.. విఫలయత్నం చేసి పోలీసులకు తనను పట్టుకునే పనిని సులభతరం చేశాడు ఈ భలే దొంగ.



# మందుబాబులకు పోటీగా మందుభామలు!

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబపరంగా ఎంతో మంది జీవితాలు మద్యానికి బానిసలు కావడం వల్లే చిన్నాభిన్నం అయ్యాయి. సినిమాల్లోనూ, పలు యాడ్స్ లోనూ మాత్రమే కాకుండా వైద్యులు సైతం ఈ అలవాటుకు దూరంగా ఉండాలని సూచిస్తారు. అయితే ఇంత కాలం మందు బాబులను చూస్తున్న తరుణంలో మగవారికి ఏ విషయం లోనూ మేము తగ్గం అంటూ ఇక్కడ కూడా పోటీకి వస్తున్నారు మహిళలు. ఇప్పటి వరకు మద్యం సేవించే విషయంలో మందుబాబులు మాత్రమే అధికంగా కనిపించేవారు. కానీ తాజాగా వెలువడిన నివేదికలు చూస్తే.. మందుబాబులకు పోటీగా నిలుస్తున్నారు మందు భామలు. భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో మద్యం సేవిస్తున్న మహిళల శాతం ఆశ్చర్యకరంగా పెరిగింది. మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, స్వేచ్ఛాపరమైన ఆలోచనల పెరుగుదల సహా పలు విషయాలను ఇందుకు కారణాలుగా పరిగణిస్తున్నారు. కొంతవరకు సాంస్కృతిక ఆచారాల ప్రభావం కూడా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.

ఇండియన్ ఆల్కహాల్ సర్వే-2025 మరియు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 2019-21 ఆధారంగా కొన్ని రాష్ట్రాల్లో మహిళల్లో మద్యం వినియోగం అత్యధికంగా ఉండటం గమనార్హం. ఈ రాష్ట్రాల వివరాలు చూస్తే షాక్ అవ్వడం ఖాయం అనిపిస్తుంది. ఇండియాలో అత్యధికంగా మద్యం సేవిస్తున్న మహిళలు ఉన్న టాప్ 5 రాష్ట్రాలు లిస్ట్ పరిశీలిస్తే.. 1. అరుణాచల్ ప్రదేశ్ - 24.2% 2. సిక్కిం - 16.2% 3. అస్సాం - 7.3% 4. తెలంగాణ - 6.7% 5. జార్ఖండ్ - 6.1% అలానే అండమాన్ అండ్ నికోబార్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లోనూ మద్యం వినియోగంలో మహిళల శాతం ఎక్కువగా ఉన్నట్లు తేలింది. అయితే మిగతా రాష్ట్రాలతో పోలిస్తే, తెలుగు రాష్ట్రాల్లో ఒకటైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం కొంత భిన్నంగా ఉంది. ఇక్కడ మహిళల్లో మద్యం వినియోగం అత్యల్పంగా ఉండడం కాస్తా ఊరటని ఇచ్చే విషయం అని చెప్పాలి. ఇది ఒక సానుకూల పరిణామంగా చెప్పుకోవచ్చు. కానీ తెలంగాణలో మాత్రం ఈ పెరుగుదల రానున్న రోజుల్లో మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం ఈ తరహా ధోరణికి పలు అవగాహన కార్యక్రమలా ద్వారా అడ్డుకట్ట వేయాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. అంతే కాకుండా మద్యం సేవించడం వల్ల మహిళలకు కలిగే నష్టాల్లో గర్భధారణల సమస్యలు ఎక్కువగా ఉంటాయని వెల్లడిస్తున్నారు. ఒత్తిడికి లోనవ్వడం ఉద్యోగ, కుటుంబ బాధ్యతల నుంచి బయటపడే మార్గంగా భావించడం ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాల ప్రభావం సరదా, ఉత్సాహానికి మద్యం ఉపయోగించడం పబ్ కల్చర్, పార్టీలు, సోషల్ మీడియా ప్రభావం

# ఎయిర్ ఇండియాలో కొంటెతనం

- **వరుస షాక్‌లతో ప్రయాణీకుల బెంబేలు**
- **తాజాగా మరో రెండు విమానాల్లో సాంకేతిక సమస్యలు**

**పీపుల్స్‌డైరీ-నెట్‌వర్క్ :** గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్ లైనర్ విమాన ప్రమాదం జరిగి 270 మందికి పైగా చనిపోయిన ఘటన తర్వాత కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదం ఎయిర్ ఇండియాకు తెచ్చిన కష్టం అంతా ఇంతా కాదు. ఈ ప్రమాదం తర్వాత ఎయిర్ ఇండియా బోయింగ్ విమానాల్లో సాంకేతిక తనిఖీలు మొదలయ్యాయి. ప్రతీ విషయాన్నీ ఒకటికి రెండుసార్లు చెక్ చేయడం ప్రారంభించారు. ఇదే ఇప్పుడు ప్రయాణికులకు సమస్యగా మారుతోంది.




అహ్మదాబాద్ ఘటన తర్వాత ఎయిరిండియా డ్రీమ్ లైనర్ విమానాల ఆలస్యం, రద్దు కావడం ఎక్కువైంది. ముఖ్యంగా విదేశాలకు వెళ్లాల్సిన విమానాల ప్రయాణాల్లో ఇబ్బందులు పెరిగాయి. తాజాగా ఓ అంతర్జాతీయ సర్వీస్ అత్యవసరంగా హాంకాంగ్ లో ల్యాండ్ అయింది. దీంతో ఎయిర్ ఇండియా మరింత అప్రమత్తమై విమానాలు బయలుదేరకముందే పలుమార్లు తనిఖీలు చేస్తోంది. దీంతో మరిన్ని విమానాలు ఆలస్యం కావడం, రద్దు కావడం జరుగుతోంది. ఇవాళ సాంకేతిక తనిఖీల కారణంగా ఢిల్లీ-పారిస్, అహ్మదాబాద్-లండన్ మధ్య నడిచే రెండు డ్రీమ్ లైనర్ విమానాలు అర్ధాంతరంగా రద్దయ్యాయి. ఇవాళ వీటిలో జరిగిన తనిఖీల్లో సమస్యలు బయటపడటంతో వీటిని రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో వీటిలో ప్రయాణించాల్సిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. అలాగే ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించింది. వీరికి కోరుకుంటే మరో సర్వీస్ అందించడం కానీ చార్జీలు వెనక్కి ఇవ్వడం కానీ చేస్తామని తెలిపింది. ఈ రెండు విమానాల రద్దుకు కొన్ని గంటల ముందు ఎయిర్‌లైన్ తన అహ్మదాబాద్-లండన్ గాట్విక్ సర్వీస్ ను రద్దు చేసినట్లు ప్రకటించింది. గగనతల పరిమితులు, అదనపు ముందు జాగ్రత్త తనిఖీల కారణంగా విమానం అందుబాటులో లేదని పేర్కొంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

చూసినా ఎన్నికల గురించే చర్చించుకుంటున్నారు. మరీ ముఖ్యంగా గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. త్వరలోనే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కాబోతుంది. ఇదిలా ఉంటే తెలంగాణలో మరో ఉప ఎన్నికకు సమయం దగ్గర పడుతుంది. అదే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక. కొన్ని రోజుల క్రితం జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో ఉప ఎన్నిక తప్పనిసరి అయ్యింది. మరి ఇంతకు ఈ ఉపఎన్నిక ఎప్పుడు నిర్వహించనున్నారు.. నోటిఫికేషన్ ఎప్పుడు విడుదలవుతుంది అనే వివరాలు.. అక్టోబర్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహించేందుకు అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి సెప్టెంబర్‌లో షెడ్యూల్ విడుదల చేస్తారని సమాచారం. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చనిపోవడంతో ఈ ఉప ఎన్నిక జరగనుంది. ఇక దీనికి సంబంధించి.. ఏర్పాట్లు చేయాల్సిందిగా.. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం.. తెలంగాణ ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఇక హైదరాబాద్ జిల్లా పరిధిలో నిర్వహించే ఎన్నికలు కావడంతో.. జీహెచ్‌ఎంసీ ఎన్నికల విభాగం వీటి నిర్వహణ బాధ్యతలను చేపట్టనుంది. ఉప ఎన్నికకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘం.. జీహెచ్‌ఎంసీకి ఆదేశాలు జారీ చేయడంతో.. బల్దియా ఉప ఎన్నిక పనులను వేగవంతం చేసింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు మొత్తం 3,89,954 ఓటర్లు ఉన్నారు. అయితే ఉప ఎన్నిక నాటికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అంతేకాక త్వరలోనే ఈ నియోజకవర్గం పరిధిలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను కూడా ప్రారంభించనున్నారు. దీనిలో భాగంగా ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదలైన తేదీ నుంచి నామినేషన్ల చివరి రోజు వరకు కొత్త ఓటర్లను నమోదు చేయనున్నారని తెలుస్తోంది. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో.. కేంద్ర ఎన్నికల సంఘం.. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఈవీఎంలు, వాటి భద్రత వంటి అంశాలపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు 500 ఈవీఎంలు అవసరం ఉంది. అయితే ఇప్పటికే జీహెచ్‌ఎంసీ 1000 వరకు ఈవీఎంలను సిద్ధం చేసింది. ఇక భద్రత కోసం రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర బలగాలను వినియోగించుకోనున్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు 1500 మంది సిబ్బంది అవసరం అవుతారని అంచనా వేస్తున్నారు. దీనిపై కూడా జీహెచ్‌ఎంసీ కార్యాచరణ సిద్ధం చేసి పెట్టుకుంది. ఇక ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు విడుదలైనా.. అందుకు తాము సిద్ధంగా ఉన్నామని జీహెచ్‌ఎంసీ ఎన్నికల సంఘానికి తెలిపింది.

# వైఎస్ షర్మిల ఫోన్ కూడా ట్యాప్!

(మొదటి పేజీ తరువాయి)

మారాయి. షర్మిల ఆరోపణల ప్రకారం, తన ఫోన్ సంభాషణలు అత్యంత గోప్యంగా ట్యాప్ చేయబడ్డాయి. ఆ సమాచారం తన అన్న, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి చేరిందన్న అనుమానం ఆమె వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా, తన సంభాషణల కోసం ప్రత్యేకంగా కోడ్ భాష ఉపయోగించినట్లు కూడా వెల్లడించారు. షర్మిల ఎవరెవరితో మాట్లాడుతున్నారన్న విషయాన్ని ఎప్పటికప్పుడు జగన్‌కు చేరవేసేలా వ్యవస్థ పనిచేసినట్లు సమాచారం. ఆమె వ్యక్తిగత సంభాషణలు, రాజకీయ నాయకులతో సంప్రదింపుల వివరాలు కూడా ఈ నిఘాలో భాగమయ్యాయని తెలుస్తోంది. షర్మిల దగ్గర ఉన్నవారికి ఓ సీనియర్ పోలీస్ అధికారి హెచ్చరికలు జారీ చేసినట్లు గుర్తించారు. ట్యాపింగ్ జరుగుతోందన్న అనుమానంతో షర్మిల అప్పుడే తన వ్యక్తిగత ఫోన్లను మార్చినట్లు చెప్పారు. అలాగే తన గోప్యతను కాపాడుకునేలా పలు జాగ్రత్తలు తీసుకున్నారని వివరించారు. ప్రస్తుతం ఈ ఆరోపణల నేపథ్యంలో షర్మిల వద్ద కొన్ని కీలక ఆధారాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో షర్మిల స్టేట్‌మెంట్ తీసుకునే అవకాశాలపై చర్చ జరుగుతోంది. ఇప్పటికే టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జడ్పీ చైర్‌పర్సన్ సరిత వాంగ్మూలాలను పోలీసులు రికార్డు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు షర్మిలను కూడా సాక్షిగా పరిగణించే అవకాశాలు ఉన్నాయి. ఫోన్ ట్యాపింగ్ ఇష్యూ.. బీఆర్ఎస్ హయాంలో, అంటే 2014 నుండి 2023 మధ్యకాలంలో కొనసాగినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# న్యూ లైఫ్ సొసైటీ బాలబాలికల ఆశ్రమంను సందర్శించిన బెటాలియన్ సిబ్బంది

**పీపుల్స్‌డైరీ-మామునూర్ :** మామునూర్ నాలుగవ బెటాలియన్ కమాండెంట్ బి. రామ్ ప్రకాష్ ఆదేశాల మేరకు అన్యువల్ రిఫ్రెషర్ కోర్స్ లో భాగంగా బీ కంపెనీ అధికారులు, సిబ్బంది లక్ష్మీపురంలోని న్యూ లైఫ్ సొసైటీ బాలబాలికల ఆశ్రమంను సందర్శించి వారికి నిత్యావసర వస్తువులు, పండ్లు, ఎగ్జామ్ పాడ్స్, పెన్స్, నోట్ బుక్స్ అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ ఆర్ఐ సాల్మన్ రాజ్, ఆర్ఎస్ఐలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# శానిటేషన్ నిర్వహణలో అలసత్వం వద్దు



## శానిటేషన్‌పై అవగాహన కల్పించిన కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**మట్టెవాడ, జూన్ 17 (పీపుల్స్ డైరీ) :** శానిటేషన్ నిర్వహణలో అలసత్వాన్ని వీడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం వరంగల్ నగర పరిధిలోని 25, 26 డివిజన్లలో చార్ బౌళి ప్రాంతంలో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి శానిటేషన్ నిర్వహణను పరిశీలించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జవాన్ లు, సిబ్బంది మాన్యువల్ గా సంతకాలు చేయడంతో పాటు బయోమెట్రిక్ హాజరు కూడా ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం విధులకు హాజరై, వెళ్లేటప్పుడు నమోదు చేయాలని, అటెండెన్స్ నమోదులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని బయోమెట్రిక్ అటెండెన్స్ ఆధారంగానే వేతనాల చెల్లింపు జరుగుతుందని అన్నారు. వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఎల్లమ్మ గుడి వద్ద గల చౌరస్తా నుండి చార్ బౌళి వాటర్ ట్యాంక్ వరకు నిర్వహించిన ర్యాలీలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో కలియతిరిగిన కమిషనర్ స్థానికులతో మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా రక్షిత చర్యలు తీసుకోవాలని, కార్పొరేషన్ సిబ్బందికి సహకరించాలని, తడి పొడి చెత్తను వేరుగా అందచేయాలని అవగాహన కల్పించి ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని అందచేసి ఇందుకు సంబంధించిన స్టిక్కర్ ను గృహాలకు అతికించి నిర్వహించిన స్వచ్ఛ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. చార్ బౌళి వాటర్ ట్యాంక్ ఆవరణలో నిర్వహిస్తున్న డిఆర్.సిసి సెంటర్ తో పాటు నర్సరీనీ పరిశీలించి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న బయోగ్యాస్ ప్లాంట్‌ను సందర్శించి నిర్వహణ తీరును ప్రశంసించిన కమిషనర్ ప్లాంట్ సామర్ధ్యాన్ని పెంచడంతోపాటు మరింత బలోపేతం చేస్తూ మరో ప్లాంటు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో సి.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజారెడ్డి ఇంచార్జి ఎస్.ఈ, సిపిలు శ్రీనివాస్, రవీందర్ రాడేకర్, వెటర్నరీ డాక్టర్ గోపాల్ రావు, ఎంహెచ్ఓ రాజేష్, ఏసిపి ఖలీల్, శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, ఏఈలు మొజామిల్, హబీబ్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

### ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రారంభించిన డీఐఈఓ

**మట్టెవాడ, జూన్ 17 (పీపుల్స్ డైరీ):** ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అత్యున్నత విద్యార్హతలున్న అధ్యాపకులచే బోధన జరుగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని డీఐఈఓ డాక్టర్ జి.శ్రీధర్ సుమన్ అన్నారు. ఇంటర్మీడియేట్ అడ్మిషన్ల ప్రచారం, పాఠ్యపుస్తకాల పంపిణీలో భాగంగా స్థానిక రంగశాయిపేట జూనియర్ కళాశాలలో "ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, నాణ్యమైన విద్యా బోధన వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులపై ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కార్పోరేట్ మాయజాలంలో పడి లక్షల రూపాయలు కోల్పోతున్నారని, స్థానిక ప్రభుత్వ కళాశాలలో తమ పిల్లలను చేర్చి నాణ్యమైన విద్యను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, అధ్యాపకులు మల్లారెడ్డి, ఎల్లస్వామి, లైబ్రేరియన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు

## పథకం అమలుపై క్షేత్రస్థాయిలో నిమగ్నమైన ప్రత్యేక అధికారులు





**మహబూబాబాద్, జూన్ 17 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు జిల్లాలో 90% గ్రౌండింగ్, మార్కింగ్ పూర్తిచేసుకుని వేగం గా పనులు కొనసాగుతున్నాయి. మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలా లలో పనుల పురోగతినీ పరిశీలించి నిర్మాణ పనులు ముగ్గు పోయడం ప్రారంభించి, స్థానిక పంచాయతీ కార్యదర్శులు అసిస్టెంట్ ఇంజనీర్లు సంబంధిత విభాగాల సిబ్బందితో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పనులు చురుకుగా కొనసాగేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కావలసిన అన్ని వసతులు సౌకర్యాలను కల్పిస్తూ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించారు. అందులో భాగంగానే ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై నివేదికలు పురోగతి తెలుసుకొని ఆలస్యం అయిన చోట స్వయంగా ఆయన పర్యవేక్షిస్తున్నారు. మంగళవారం డోర్నకల్ మండలం ప్రత్యేక అధికారి నరసింహస్వామి లబ్ధిదారుని గృహ నిర్మాణం కోసం ముగ్గు పోసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇనుగుర్తి మండల ప్రత్యేక అధికారి ఎస్.కృష్ణవేణి మండల కేంద్రంలోని సుప్పరి పుష్ప భర్త వెంకన్న ఇందిరమ్మ లబ్ధిదారుని గృహానికి భూమి పూజ చేసి ముగ్గు పోశారు. అనంతరం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు, పాఠశాలలు పునర్ ప్రారంభం ఐన నేపథ్యంలో వసతి గృహంలోని తరగతి గదులు, డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను ఆమె పరిశీలించారు. ప్రభుత్వం అందించే డైట్ మెనూ ప్రకారం పక్కాగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆమె కోరారు. ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యక్రమాలు లక్ష్యాలను పూర్తి చేయాలని ఇప్పటికే సంబంధిత ప్రత్యేక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం రైతు భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన రైతు రెవెన్యూ సదస్సుల ను జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుతం భూ సమస్యలు ఉన్న రైతులు వారి నుండి దరఖాస్తులు స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వము నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చిన తర్వాత వాటి దరఖాస్తులను పరిష్కరించడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎడ్యుకేషన్, హెల్త్, న్యూట్రిషన్, సానిటేషన్ తదితర అంశాలపై అన్ని విభాగాల సిబ్బంది జిల్లా యంత్రాంగం (మిషన్ మూడ్) యుద్ధ ప్రతిపదికన పనులు నిర్వహిస్తుంది. వరుస సమీక్షలు, సమావేశాలు, నివేదికలతో ప్రత్యేక అధికారులు హౌసింగ్ రెవెన్యూ అన్ని విభాగాల సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారు.

# మంత్రి గారు.. కేంద్రం నిధులు ఇవ్వలేదా?

## ఎస్ఏఎస్‌సీఐ కింద ఇచ్చిన వడ్డీలేని రుణాలు మరిచారా? - రామప్పకు ఇచ్చిన రూ.73.74కోట్లు కనబడడం లేదా?

## కేంద్రంపై విమర్శలు మానుకోవాలి..- నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి సురేఖ దృష్టిపెట్టాలి- గంట రవికుమార్

**మట్టెవాడ, జూన్ 17 (పీపుల్స్ డైరీ):** రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రంలోని మోదీ సర్కారు కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే రాష్ట్రానికి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు నిధులు ఇచ్చినా రాజకీయ లబ్ధికోసం అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలని దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖకు వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ హితవు పలికారు. సోమవారం మంత్రి సురేఖ మీడియాతో మాట్లాడుతూ కేంద్రంపై చేసిన వ్యాఖ్యలపై మంగళవారం గంట రవికుమార్ తీవ్రంగా స్పందించారు. గోదా వరి పుష్కరాల కోసం ఆంధ్రాకు నిధులి చ్చిన కేంద్రం, తెలంగాణకు మాత్రం నిధులివ్వక పక్షపాతం చూపుతోందని చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. కేంద్రం ఎస్ఏఎస్‌సీఐ(స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్) స్కీం కింద రాష్ట్రాలకు 50 ఏళ్ల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తోందని గంట స్పష్టం చేశారు. ఈ నిధులను వాడుకునే అవకాశం రాష్ట్రానికి కూడా ఉందన్న విష యం మంత్రి గుర్తించకపోవడం విడ్డూరం గా ఉందన్నారు. ఎస్ఏఎస్‌సీఐ, ఓఎఫ్‌సీ (ఆప్టికల్ ఫైబర్ కేబుల్) నెట్‌వర్క్ కింద నిధులు తీసుకొని పర్యాటక అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పన, అనుసంధా నం, లాజిస్టిక్స్ తదితర పనులకు



వినియో గించుకోవచ్చన్న విషయం మంత్రికి తెలి యదా? అంటూ ఎద్దేవా చేశారు. ఈ స్కీం కిందే ఆంధ్ర రాష్ట్రం రూ.93కోట్లు నిధులు తెచ్చుకుని గోదావరి పుష్కరాలను ఘనం గా నిర్వహించినట్టు రవికుమార్ స్పష్టం చేశారు. ఇవేవీ తెలియక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై సురేఖ విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా నిజానిజాలు తెలుసుకుని హుందాగా మాట్లాడాలని హితవు పలికారు.

### రామప్పకు రూ.73.74కోట్లు ఇచ్చిన కేంద్రం..

టూరిజం సస్టైనబుల్ సర్క్యూట్ స్కీం పేరు తో ఎస్ఏఎస్‌సీఐ నుంచే రాష్ట్ర ప్రభుత్వం రూ.73.74కోట్లు తీసుకుని రామప్పను అభివృద్ధి చేస్తోందని, ఈ విషయాన్ని మంత్రి గుర్తుంచుకోవాలని గంట అన్నా రు. అంతేకాదు సోమసిల్లలో వెల్నెస్, స్పిరిచువల్ రిట్రీట్ నల్లమల పేరుతో మరో రూ.68.10 కోట్లు ఖర్చు పెట్టిన విషయం దేవాదాయ మంత్రి సురే ఖకు తెలియదా అంటూ ఎద్దేవా చేశారు. ఓరు గల్లుకు స్మార్ట్ సిటీ, అమృత్, హృదయ్ పథకాలను అమలు చేస్తున్న విషయం మరవడం విడ్డూరంగా ఉందన్నారు. అలా గే, కేఎంసీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, కాజీపేట ఓరాయిలింగ్ వ్యాగన్ ఫ్యాక్టరీ, రామప్పకు యూనెస్కో, గిరిజన యూనివ ర్సిటీ ఇలా చెప్పుకుంటూ పోతే కేంద్రం ఇచ్చింది ఎంతో ఉందన్నారు.

### రాజకీయ పబ్బం కోసమే మంత్రి వ్యాఖ్యలు

కాంగ్రెస్ పార్టీలో తన గ్రాఫ్ రోజురోజు కూ పడిపోతుండడంతో తన రాజకీయ పబ్బం కోసమే మంత్రి సురేఖ కేంద్రంపై అసత్య ప్రచారాలు చేసి లబ్ధిపొందాలని చూస్తోం దని రవికుమార్ విమర్శించారు. అయినా ఆమె మాటలు ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. నమ్మి ఓటేసిన వరంగల్ తూర్పు నియోజకవర్గానికి ఆమె చేసిన అభివృ ద్ధి శూన్యమని ఆరోపించా రు. ఇప్పటికైనా తూర్పు అభివృద్ధిపై దృష్టిసారించాలని గం ట సూచించారు. లేదంటే ప్రజాగ్రహా నికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.

# నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్




**మట్టెవాడ, జూన్ 17 (పీపుల్స్ డైరీ):** బల్దియా ద్వారా నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్లో అన్ని విభాగాల అధికారులతో సమావేశమై పారిశుధ్యం, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, డి ఆర్ ఎఫ్ కార్యకలాపాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణ, వాహనాల స్థితిగతుల పై వారు సమీక్షించగా, బల్దియా పరిధిలో 66 డివిజన్ లు ఉన్నాయని, ప్రతి డివిజన్ కు ఇద్దరు జవాన్లు, 28 నుండి 35 వరకు పారిశుధ్య కార్మికులు, 501 పారిశుధ్య వాహనాలు అందులో క్రాంప్టర్లు, డోజర్స్, హిటాచి మిషన్స్, టిప్పర్స్, స్వీపర్ మిషన్స్, స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్లు తదితర వాహనాలు ఉన్నాయని, మూడు వైకుంఠ రథాల సేవలు అందిస్తున్నట్లు, 440 టన్నుల చెత్త ప్రతిరోజు సేకరణ జరుగుతుం దని, 22 డిఆర్సి కేంద్రాలు, హసన్పర్తి లో ఏబీసీ సెంటర్ నిర్వాహణ, రాంపూర్ డంప్ యార్డ్ నిర్వహణపై సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి తెలుపగా పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా జరగా లని, ప్రతి గృహం నుండి ప్రతిరోజు స్వచ్ఛ ఆటోల ద్వారా తడి పొడి చెత్త సేకరణ జరిపి సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ లకు తరలించాలన్నారు. పారిశుధ్య నిర్వహణకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు జరగాల న్నారు. ఇంజనీరింగ్ అధికారులతో ప్రతిరోజు మంచి నీటి సరఫరా, ఫిల్టర్ బెడ్ల నిర్వహణ, లీకేజీల అరికట్టుట, వర్షాకాలంలో వరద నివారణకు చర్యలపై అధికారులతో సమీక్షించగా, మహానగరంలోని సుమారు 10 లక్షల మందికి 85% ప్రతిరోజు, 15 శాతం దినం తప్పి దినం మంచినీరు సరఫరా జరుగుతున్నదని, ధర్మసాగర్ లోని ప్రధాన నీటి సోర్స్ ద్వారా ధర్మసాగర్, కాకతీయ యూని వర్సిటీ, దేశాయిపేట్, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ల ద్వారా రా వాటర్ ను శుద్ధి చేసి స్వచ్ఛ తాగునీటిని , 125 ఈ ఎస్ ఎల్ ఆర్ ల ద్వారా అందిస్తున్నట్లు, 230 ఎంఎల్డి నీటి సామర్థ్యం ఉండగా ప్రతిరోజు 205 ఎమ్మెల్డి నీటిని వినియోగి స్తున్నట్లు ఇంచార్జ్ ఈ ఎస్ సి శ్రీనివాస్ తెలుపగా, ప్రణాళిక బద్ధంగా ఎప్పటికప్పుడు లీకేజీలను అరికడుతూ, నిత్యం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ చివరి ఇంటి వరకు నీరందేలా చూడాలని, ఏదైనా కారణాల చేత నీరందరిని ప్రాంతాలకు ట్రాక్టర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. వర్షాకాలంలో నగరంలోని



లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని, నగరంలోని ప్రధాన నాలాల పూడిక తీత పూర్తయిందని, అంతర్గత నాలాలు కూడా ఎప్పటికప్పు డు శుభ్రం చేయడంతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మాన్సూన్ రెస్పాన్స్ టీమ్లు, డి ఆర్ ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకుంటూ క్రియాశీలంగా పనిచేయాలన్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ విభాగం సిబ్బంది పరికరాల గురించి అడిగితెలుసుకుని సిద్ధంగా ఉండాలన్నారు. సాధారణ నిధులు 15 ఫైనాన్స్ నిధులు, స్టేట్ ఫైనాన్స్ తదితర నిధులతో చేపట్టి పూర్తయిన, కొనసాగుతున్న, పనులపై సమీక్షించి సకాలంలో ఆయా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా ప్రధాన రహదారు లతో పాటు వీధులలో వీధి దీపాలు సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం నిర్వహణ, టిజిబి పాస్ కింద భవన నిర్మాణా ల,లే అవుట్ల అనుమతులు, ఎల్ఆర్ఎస్ పురోగతి సమీక్షించగా, ఈ సంవత్సరం టి జి బిపాస్ కింద 2527 భవన నిర్మాణాల అనుమతుల మంజూరు, ఎల్ ఆర్ ఎస్ క్రింద లక్ష దరఖాస్తులు రాగా అందులో 31,262 ఫీజు చెల్లించగా వారి ప్లాట్ల క్రమబద్ధీకరణ ద్వారా దాదాపు 134 కోట్ల ఆదాయం సమకూరిందని ఇన్చార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ తెలుపగా, ప్రభుత్వం 30 జూన్ 2025 వరకు పొడిగించినం దున నగర ప్రజలు సద్వినియోగం చేసుకొనెలా చూడాలన్నా రు. హార్టి కల్చర్ విభాగం ద్వారా నర్సరీల నిర్వహణ, అమృత్ 2.0, వన మహోత్సవం తదితర అంశాలపై సమీక్షించారు. ఆదేశించారు. అనంతరం సఫాయి మిత్రా కార్మికుల ఆరోగ్య రక్షణలో భాగంగా నమస్తే కార్యక్రమం క్రింద 37 మంది సఫాయి మిత్ర కార్మికులకు, సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్లకు పి పి ఈ పిట్లను కిట్లను మేయర్, కమిషనర్లు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోన, ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇంచార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ శివ లింగం, హార్టికల్చర్ ఆఫీసర్లు రమేష్, లక్ష్మారెడ్డి ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డీఎఫ్ శంకర్ లింగం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, రవికుమార్, సంతోష్ బాబు, మాధవి లత, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వాహనాల మరమ్మతులో జాప్యాన్ని నివారించండి

### కమిషనర్‌తో కలిసి వాహన షెడ్‌ను క్షేత్ర స్థాయిలో పరిశీలన...

**మట్టెవాట, జూన్ 17 (పీపుల్స్ డైరీ) :** వాహనాల మరమత్తులో జాప్యాన్ని నివారించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి బాలసముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్‌ను మంగళవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వెహికల్ షెడ్‌లో ఎన్ని వాహనాలు మరమత్తులకు గురి అయి ఉన్నాయి? ఎన్ని వాహనాలకు ఏ ఏజెన్సీ తో ఒప్పందం కుదుర్చుకున్నారు? వాహనాలు మరమ్మతులకు గురి అయితే అలక్ష్యము వహించకుండా వెంటనే మరమత్తులు చేపట్టాలని వాటికి సంబంధించిన అప్రూవల్ వెంటనే ఇవ్వడం జరుగుతుందని ,స్క్రాప్ కు టెండర్ పిలవాలని వాహనాలకు సంబంధించిన స్క్రాప్ ను వెంటనే డిస్పోస్ చేయాలని కొత్త గా ఎన్ని వాహనాలు కొనుగోలు చేయనున్నారు? మొత్తం ఎన్ని డస్ట్ బిన్లు కొనుగోలు చేస్తున్నారు? ఏజెన్సీ ఎవరు? ఇందులో ఎందుకు జాప్యం జరుగుతుంది ? ఇక్కడ పనులు చేసే రోజువారి సిబ్బంది సంబంధించిన ఏజెన్సీ ఎవరు? ఏజెన్సీ కి అందజేసే రిపేరింగ్ బ్యాలెన్స్ అమౌంట్ ఉంటే సిబ్బందికి వేతనాలు చెల్లించి మిగతా అమౌంట్ వారికి అందజేయాలని పెద్ద వాహనాలకు మరమ్మతులకు గురైతే వెంటనే పనులు ప్రారంభించి అప్రూవల్ కోసం ఫైల్ పంపించాలని పారిశుధ్య పనులకు సంబంధించి తరలింపు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వాహనాల మరమ్మతులు వెంటనే పూర్తి చేసి అందించాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ మహేందర్ డిఈలు రాజ్ కుమార్ శివానంద్ ఏఈలు ఫణి సంతోష్ కుమార్ సానిటరీ సూపర్వైజర్ నరేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# మొదలైన ఆయిల్ ఫామ్ హార్వెస్టింగ్...!

## రైతు మోములో చిరునవ్వు...!

**30 ఏళ్ళ పాటు రైతుకు నికర ఆదాయం**

**గణపురం మండలంలో ఇప్పటికే 300 ఎకరాలల్లో అయిల్ ఫామ్ సాగు**

**టన్ను ఆయిల్ ఫామ్ ధర రూ.18748**

**సంవత్సరానికి రూ.1,20,000/- నుండి రూ.1,50,000/- నికర ఆదాయం**

**బ్యాంకర్స్ మరియు రైతులతో త్వరలోనే సమావేశం నిర్వహిస్తాం**

**సెవెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ఎండీ గండ్ర గౌతమ్ రెడ్డి**

**గణపురం, జూన్ 17 (పీపుల్స్ డైరీ):** రైతులకు 30 ఏండ్ల పాటు నికర ఆదాయం ఇచ్చే పంట ఆయిల్ ఫామ్ అని రైతులందరూ వరి, మిర్చి పంటలకు ప్రత్యమ్నాయ పంటగా ఆయిల్ ఫామ్ సాగు చేయాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యూత్ నాయకుడు, సెవెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ఎం.డీ గండ్ర గౌతమ్ రెడ్డి అన్నారు. మంగళవారం గణపురం మండలం కొండాపూర్ గ్రామంలో రైతు అశోక్ రెడ్డి ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించి, రైతులకు ఆయిల్ ఫామ్ సాగు అవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా గౌతంరెడ్డి మాట్లాడుతూ... భారత దేశంలో ప్రతి ఒక్కరూ స్వీకరించే ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆయిల్ ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయిల్ ఫామ్ పంటను ప్రత్యామ్నాయ పంటగా సాగు చేయాలని రైతులకు సూచించినప్పుడు మా నాన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి రైతులకు ఒక్క మంచి ఆదాయ వనరుగా ఉన్న ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించేందుకు రైతులను అశ్వారావుపేట లోనీ ఆయిల్ ఫామ్ తోటల వద్దకు తీసుకెళ్ళి అక్కడి రైతులతో మాట్లాడించి, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పరిశీలించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఆ తరువాత రైతులు చాలా మంది ఆయిల్ ఫామ్ సాగు పై మొగ్గు చూపడం జరిగింది. గణపురం







మండలంలో ఇప్పటికే 120 మంది రైతులు 300 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగును చేపట్టడం జరిగిందనీ, నేడు కొండాపూర్ గ్రామంలోని మాజీ ఎంపీటీసీ అశోక్ రెడ్డి 24 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 9 ఎకరాల్లో 6 టన్నుల ఆయిల్ ఫామ్ దిగుబడి రావడం జరిగిందన్నారు. ఇది ప్రతి నెల ఒక్క ఉద్యోగికి నెల జీతం వచ్చినట్లు రైతులకు ప్రతి నెల నికర ఆదాయం దాదాపు 30 ఏండ్ల వరకు ఉంటుందని తెలిపారు. రైతులు మంది అశోక్ రెడ్డి , రమణాకర్ లను చూసి ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ఆసక్తి చూపించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఆయిల్ ఫామ్ సాగుపై ఉన్న అనుమానాలు ఇప్పటికే చాలా మంది రైతులకు తొలగిపోయాయన్నారు. అదే విధంగా రైతులు అడవి పందుల తో ఇబ్బంది ఉందని, చుట్టు పెన్సింగ్ వేయడానికి సబ్సిడీ వచ్చేలా చేయమని మా దృష్టికి తీసుకురావడం జరిగిందనీ, ఈ విషయంపై ఇప్పటికే బ్యాంకు అధికారులతో మాట్లాడటం జరిగిందనీ 15 రోజుల్లో బ్యాంకు వాళ్ళతో,రైతులతో సమావేశం ఏర్పాటు చేస్తామని, బ్యాంకు లోన్ వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రైతులు గౌతమ్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సువేన్ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ విస్తరణ అధికారి శివకృష్ణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, రైతులు మంద అశోక్ రెడ్డి, ఎల్లబోయిన భద్రయ్య, ఎర్రబెల్లి రామేశ్వరరావు, మామిడి రమణాకర్, ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



**గణపురం, జూన్ 17 (పీపుల్స్ డైరీ) :** సింగరేణి సంస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం కెటికె 2 పరిశీలించారు. అనతరం జిఎం కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన మార్కెట్ పరిస్థితిలకు అనుగుణంగా సింగరేణి ఎదగాలని సూచించారు. బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలని సూచించారు. 45 వేలకు పైబడిన ఉద్యోగులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ, భవిష్యత్తు తరాలకు ఉపాధిని అందించే సింగరేణి బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సింగరేణి లాభాల్లో ఉండి సంస్థ ఉద్యోగులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరగాలన్నది ప్రభుత్వ ప్రధాన ఆలోచన అని డిప్యూటీ సిఎం తెలిపారు. గతంలో బొగ్గు రంగంలో సింగరేణి, కోల్ ఇండియాలది ఏకచత్రాధిపత్యం కానీ ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా బొగ్గు రంగంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో మార్కెట్లో పోటీకి తట్టుకొని సింగరేణి నిలబడా ల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ కంపెనీల బొగ్గు ఉత్పత్తి వ్యయం, ఆ కంపెనీలు బహిరంగ మార్కెట్లో బొగ్గు ఏ ధరకు అమ్ముతున్నాయి, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, బహిరంగ మార్కెట్లో సింగరేణి బొగ్గుకు ఉన్న ధర ఎప్పటికప్పుడు అధికారులు, సిబ్బంది పోల్చుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ ఉత్పత్తి వ్యయం, మార్కెట్లో బొగ్గు ధరలకు సంబంధించిన వివరాలను సింగరేణి కార్మికులకు అవగాహన కలిగేలా మైన్స్ వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని, సింగరేణి కార్మికులు, అధికారులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఇదంతా ఒక భాగమైతే మైనింగ్ రంగంలో 136 సంవత్సరాల అనుభవం ఉన్న సింగరేణి కంపెనీ బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టి లాభాలు ఆర్జించే ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రపంచంలో ఉన్న క్రిటికల్ మినరల్స్ ఏమిటి , వాటికి ఉన్న డిమాండ్ ఎంత అన్న అంశాలపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్స్ ను నియమించుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. భవిష్యత్తు గురించి ఆలోచన చేయక పోతే ముందు తరాలకు నష్టం చేసినట్టు అవుతుందని డిప్యూటీ సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సింగరేణిలో పూర్తిగా వ్యాపారమే కాదు మానవీయ కోణం కూడా ఉండాలని తెలిపారు. సింగరేణి మైన్ కార్యకలాపాలు జరిగే ప్రాంతం మొత్తం వరకు అక్కడి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో రెండు గ్రామాలు ప్రభావితం అవుతున్నాయని స్థానికులు తెలిపారు, ఈ అంశంపై విచారణ చేయాలని, సింగరేణి మైన్స్ కోసం భూమి కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాల్సిన జాబితా పై విచారించాలని అర్హుల జాబితా పంపాలని అధికారులను ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ఇటీవల కల్పించాం, సింగరేణిలోని శాశ్వత ఉద్యోగులకే కాదు కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ చెల్లిస్తున్న విషయాన్ని సమావేశంలో చర్చించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సింగరేణి డైరెక్టర్ పా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

**మేడ్చల్, జూన్ 17 (పీపుల్స్ డైరీ):** ఎల్లంపేట్ మున్సిపాలిటీ, రావల్ కోల్ గ్రామంలో నరేంద్ర మోడీ గారు కేంద్రంలో 11 సంవత్సరాలు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, సుపరిపాలన వారోత్సవంలో భాగంగా,ఎల్లంపేట్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎక్కల్ దేవి శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో, "మొక్కలు నాటడం" కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్ , మహిళా మోర్చా అధ్యక్షురాలు పుష్ప మల్లారెడ్డి, హాజరై మోడీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకోవాలని బిజెపి నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.సత్యనారాయణ, పి మహేష్, ఉషిరి గారి బాబు, బాలకృష్ణ, చుక్క శంకర్, వై బిక్షపతి, వై నవీన్ యాదవ్, చుక్క సత్యనారాయణ, వై మహేందర్, ఎండి మున్వర్, ఏమ్ మహేందర్ యాదవ్, జి రమేష్, శ్రీకాంత్, , జి బిక్షపతి, జీడిపల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మున్సిపల్ బీజేపీ ఆధ్వర్యంలో రచ్చబండ

**మేడ్చల్, జూన్ 17 (పీపుల్స్ డైరీ):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో రచ్చబండ మేడ్చల్ కిందిబస్తి లో నిర్వహించడం జరిగింది. ప్రియతమా ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాలుగా దేశానికి చేస్తున్న సేవా, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి,మైసరి రాజు,సర్వేశ్వర రెడ్డి,సాకరబోయిన వెంకటేష్,మామిళ్ళ నర్సింగ్ రావు రజక,బొజ్జ వంశీ రెడ్డి,జకట బాబు రాజు,పోతూ హరిబాబు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమాన్ని వెనకబడనివ్వం

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నం..**

**సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం క్యాబినెట్ నిరంతరం కృషి**

**చెన్నాపూర్‌లో సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం**

**మంజూరునగర్ నవాబుపేట ధర్మారావుపేట సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన**



**చిట్యాల, జూన్ 17 (పీపుల్స్ డైరీ) :** ప్రజా ప్రభుత్వంలో సంక్షేమాన్ని వెనకబడనివ్వం అభివృద్ధిని ఆగనివ్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు డీసీసీ అధ్యక్షుడు ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామంలో నూతనంగా రూ. 140 లక్షలతో నిర్మించిన సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం మొరంచపల్లి నుండి మంజూరునగర్ వరకు వరకు సాగిన పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించగా ఈ ర్యాలీలో అతిథులు ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం మంజూరునగర్లో నవాబుపేట ధర్మారావుపేట మంజూరునగర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురా బోతున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని అన్నారు. రూ.22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నామని తెలిపారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఏడాదిన్నర కాలంలో 57వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయబోతున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాన్ని తీసుకువచ్చామన్నారు. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం రూ. 21,500 కోట్లు ఖర్చు చేసామన్నారు. రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతి నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి గుడికి లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందన్నారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలల్లో పెద్ద సంఖ్యలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుండి అక్రమ రవాణా జరగడానికి వీలులేదు**

**విల్లేజ్ విసిటింగ్స్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ ఆప్స్ మరియు సైబర్ క్రైమ్స్ గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**





**సంగారెడ్డి , జూన్17(పీపుల్స్ డైరీ) :** నారాయణఖేడ్, సిర్గాపూర్, కంగ్టీ, కల్హేర్ పోలీసు స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ ఆవరణ, బ్యారెక్ పరిశుభ్రతను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ రికార్డ్ లను తనిఖీ చేస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్ లో ఉండాలని, లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని అన్నారు. ముఖ్యంగా మిస్సింగ్/ కిడ్నాప్ కేసుల ఛేదనకు సబ్-డివిజన్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని డియస్పీ కి సూచించారు. ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేస్తూ బాధితులకు అండగా నిలవాలని యస్. హెచ్. ఓ లకు సూచనలు చేశారు. తమ పోలీసు స్టేషన్ పరిధిలో గల సస్పెక్ట్, కేడి, రౌడీ షీటర్లను రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ.. ఆన్లైన్ లో అప్ డేట్ చేయాలన్నారు. సిబ్బంది ఆయా వర్టికల్ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లాను ముందు వరుసలలో ఉంచడానికి కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కంగ్టీ, నాగల్ గిద్ద, సిర్గాపూర్ పోలీసు స్టేషన్ ప్రాంతాల నుండి ఎలాంటివి అక్రమ రవాణా జరగకుండా బార్డర్ చెక్ పోస్ట్ లలో నిఘా కట్టుదిట్టం చేయాలని డియస్పీ కి సూచించారు. సరిహద్దు ప్రాంతాలలో మరియు ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. నారాయ ఖేడ్ వంటి రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్‌లో భాగంగా ప్రతిరోజు వాహనాల తనిఖీ నిర్వహించాలని, అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్ లుగా గుర్తించి, సైన్ బోర్డులను ఏర్పాటు చేసే విధంగా చూడాలని అన్నారు. ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్స్ మరియు రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యస్. హెచ్. ఓ కు సూచనలు చేశారు. అనంతరం సిబ్బందినిఉద్దేశించి మాట్లాడుతూ సిబ్బంది, అధికారులు 24Х7 పోస్టింగ్ హెడ్‌క్వార్టర్ నందు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సుదూర ప్రాంతాల నుండి ప్రయాణాలు ప్రమాదానికిదారి తీయవచ్చని అన్నారు. సిబ్బంది వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. విధినిర్వహణలో పూర్తినిబద్ధతతో ఉండాలని అధికారులకు, సిబ్బందికిసూచనలుచేశారు. ఈతనిఖీలలో ఎస్పీవెంబడి నారాయణ ఖేడ్ డియస్పీ వెంకట్ రెడ్డి, నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి, కంగ్టీ,సిఐచంద్రశేఖర్, నారాయణఖేడ్ ఎస్ఐ విధ్యాచరణ్ రెడ్డి, కంగ్టీ ఎస్ఐదుర్గా రెడ్డి, సిర్గాపూర్ ఎస్. హెచ్. ఓ వెంకట్ రెడ్డి,కల్హేర్ ఎస్ఐ వెంకటేశం తదితరులు ఉన్నారు.

# అసత్య ఆరోపణలు చేస్తే శిక్ష తప్పదు

**కాంగ్రెస్ యువజన నాయకుడు భానుచంధర్**



**మంగపేట,జూన్17(పీపుల్స్‌డైరీ):** మండలంలోని బుచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంగపేట మండల యూత్ నాయకులు జంగంభానుచందర్ మరియు ములుగు జిల్లా యువజన నాయకులు ఎడ్ల నరేష్ మీడియాతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గ్రామంలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్లను కావాలని మేము చెప్పిన పేర్లు రాలేదు అని కక్షపూరిత ధోరణితో మీడియా వాళ్లకు ఊరిలో ఉన్న కొంతమంది మహిళలను రెచ్చగొట్టి మంత్రి సీతక్క దగ్గరికి పంపించి గొడవలకు దారి తీయడం జరిగిందని ఎలాంటి ఆధారం ఉన్నా సంబంధించిన సీనియర్ పార్టీ నాయకులకు గాని మండల పార్టీ నాయకులు గాని మంత్రికి గాని మీరు తెలియజేసి తగు చర్యలకు మేము సిద్ధంఏ ఆధారము లేకుండా మాపై ఇందిరమ్మ కమిటీపై తప్పుడు ఆరోపణలు చేస్తే వారిపై పోలీస్ కేసులు పెట్టి చట్టరీత్యా చర్యలకు సిద్ధమవుతామని వారిపై ఎలాంటి చర్యలు కైనా వెనుకాడేది లేదని అవసరం అయితే ఇందిరమ్మ కమిటీలను కూడా మార్చాలని మంత్రి సీతక్క సూచించార న్నారు. పార్టీలో కోవర్టు రాజకీయాలు చేసే వ్యక్తులను దూరంగా ఉంచాలని వారికి ఎలాంటి కమిటీలు కూడా సభ్యత్వాలు ఉంచకూడ దని అందరినీ కలుపుకొని పోయి అందరి ఆమోదంతో ఇందిరమ్మ కమిటీ ముందుకు పోవాలని మంత్రి జిల్లాఅధ్యక్షులు చూచించార న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కాటూరి నాగయ్య ప్రధాన కార్యదర్శి రాచకొండ సోమయ్య, యూత్ అధ్యక్షులునాగలిపరశురాం సీనియర్ నాయకులుపల్లెశోభన్‌బాబు,గడ్డంశ్రీహరి,కన్నాల కొండల్‌రెడ్డి, గడ్డం పరమేశ,నాలిరాంబాబు,కాటూరినవీన్,బూర్గులశివలింగయ్య, అక్కపెల్లిమధు,ఎడ్లనవీన్,ధర్మారపు సాయిలు పాల్గొన్నారు.

# మూడు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేయాలి





**గోవిందరావుపేట, సంగారెడ్డి జూన్ 17(పీపుల్స్ డైరీ) :** తాడ్వాయి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిపసర సెక్టార్‌వడ్డెర కాలనీ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్య క్రమంలో భాగంగా ఈసీసీ డే నిర్వహించి అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు ఉచిత విద్య యొక్క ప్రాముఖ్యత గురించి పాఠశాలలో పుస్తకాలు అభివృద్ధి కార్డులు ప్రదర్శించి తల్లుల కు అవగాహన కల్పించడం జరిగింది, అంగన్వాడి సేవలను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని,తెలియజేశారు, అంగన్వాడీకేంద్రంలోఉండేఉచితమెటీరియల్సుడిస్ప్లే చేయడం, పిల్లలకు విద్యను నేర్పించే విధానంపై అవగాహన కల్పించ నైనది. అక్షరాభ్యాసాలునిర్వ హించనైనది. అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించే మంచిఅలవాట్లపై అవగాహన కల్పించడం జరిగింది, కార్యక్రమంలోవైద్యాధి కారివిక్రం, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడి టీచర్లు భాగ్యమ్మ, పద్మరాణి, సరిత, పద్మావతి,హెల్పర్‌కల్పన,తల్లులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో**

**రోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం**



**కుత్బుల్లాపూర్,జూన్17(పీపుల్స్ డైరీ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ బాచుపల్లి పరిధిలోని,18 వ డివిజన్ సాయి అనురాగ్ కాలనీ రోడ్ నెం.7, రోడ్ నెం.7 సీసీ రోడ్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో,కాలనీవాసులు తీవ్రఇబ్బంది అవుతుండడంతో, కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గతనెలసంప్రదించగా,వారి సమ్యసపై స్పందించి, మున్సిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి 35,00,000 రూ మంజూరు చేయించి, ఈరోజు సీసీ రోడ్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీను ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు శాల్వాతో సత్కరించి,ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, కాలనీ కొరకు మరి కొన్ని మౌలిక సదుపాలయ కొరకు హన్మంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్‌మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి,నిజాంపేట్ మున్సిపల్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి,మేడ్చల్ మల్కాజిగిరి సెక్రటరీ కోలన్ బాల్‌రెడ్డి,డివిజన్‌రాజేందర్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు షబీర్, శ్రీనివాస్, కావ్య,శ్రీకాంత్, శ్రీధర్‌గౌడ్, జితేందర్ రెడ్డి,రాజ్ కుమార్,హనుమంత్,నవీన్‌కుమార్,జిత్తు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# పోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య

**కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ తో వ్యక్తి గత స్వేచ్ఛను భంగం కలిగించడం దుర్మార్గమైన చర్య.**

**తప్పు చేసిన వారెవరైనా శిక్షార్హులే...చట్టం నుండి తప్పించుకోలేరు.**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం**




**కూకట్ పల్లి, జూన్ 17(పీపుల్స్ డైరీ) :**జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫోన్ ట్యాపింగ్‌లో భాగంగా,నా వ్యక్తిగత మరియు పొలిటికల్ నెంబర్ రెండు ఫోన్ నెంబర్లు ఫోన్ ట్యాపింగ్ అయ్యాయని, వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడు తూ,గత బిఆర్ఎస్ పాలనలో 2023 ఎన్నికల సమయంలో, నవంబర్ 14నుండి 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 600 ఫోన్లు ట్యాపింగ్ చేశారని, కాంగ్రెస్ పార్టీ నాయకులవి 450 పైన, మిగితావి వివిధ రంగాల వారివి ట్యాపింగ్ చేశారని సిఐ చెప్పారని అన్నారు. అందులో నా నెంబర్లు ఉన్నాయని చెప్పారు. ఇందులో కేసీఆర్, ఆనాటి పాలకుల ఆలోచన ప్రతిపక్ష పార్టీలు బ్రతకొద్దని, ట్యాపింగ్ ఆయుధంతో రాజకీయ నేతలను,సినీ ప్రముఖులను, వ్యాపార వేత్తలను,న్యాయ మూర్తులను అందరిని బ్లాక్ మెయిల్ చేసి,అందరి జీవితాలతో ఆడుకున్నారని అన్నారు. ఫోన్‌ట్యాపింగ్‌చేసి అనేక కుటుంబాలలో చిచ్చుపెట్టి, ప్రతిపక్ష నాయకులకు నిద్రలేకుండా చేసి,వారు చేసే పనులను తెలుసుకోని బ్లాక్ మెయిల్ చేసి,రాజకీయంగా వాడుకున్న దుర్మార్గమైన చర్య. ఈ తెలంగాణ రాష్టంలో జరిగితే దేశం మొత్తం ఉలిక్కిపడింది అని అన్నారు. రాష్టంలో బిఆర్ఎస్ గత 8ఏళ్లపాటు ఫోన్ ట్యాపింగ్‌లు చేశారని, ఆ నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినట్టుగానే,అవినీతి చేసిన వాళ్ళని చట్టం ముందు నిలబెడుతా. ప్రభాకర్‌రావు మీరు ఏదేశంలో దాక్కున్నా, తెలంగాణకు పిలిపిస్తా చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది అని, అదే జరుగుతుంది అని అన్నారు. ఈఫోన్ ట్యాపింగ్‌లో ఎస్‌బిఐ మాజీచీఫ్ ప్రభాకర్ రావుని,మిగితా నిందితులందరిని వెంటనే శిక్షించాలి డిమాండ్ చేశారు.

# ఎస్సీ వసతి గృహం నూతన వార్డెన్‌గా జె. దస్తయ్య




**సంగారెడ్డి జూన్ 17(పీపుల్స్ డైరీ) :** పుల్కల్ మండల కేంద్రంలోని ఎస్సీ వసతిగృహం నూతన వార్డెన్‌గా జె. దస్తయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు వార్డెన్‌గా పనిచేసిన మాణయ్య హత్నూర మండలంలోని తుర్కలఖానాపూర్ హాస్టల్ కు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వార్డెన్ దస్తయ్య మాట్లాడుతూ వసతిగృహంలో ప్రవేశం పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 3వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ,ఓసివిద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వసతి గృహంలో నాలుగు జతల దుస్తులు, బెడ్ షీట్, నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్, నెలవారి సబ్బుల బిల్లు, స్వెటర్లు, స్కూల్ బ్యాగులు, స్కూల్ షూస్, స్పోర్ట్స్ షూస్, మంకీక్యాప్, సాక్సులు వంటి సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు. 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకుకాస్మోటిక్ బిల్లు175 రూపాయలు మరియు 8వ తరగతి నుండి 10వతరగతి విద్యార్థులకు కాస్మోటిక్ బిల్లు 275 రూపాయలుఅందించడంజరుగు తుందన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా ట్యూషన్ చెప్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సంయోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి

**నవ భారతి అసోసియేషన్ ఫర్ ఎడ్యుకేషన్ హెల్త్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో సన్మానం.**



**రంగారెడ్డి,జూన్ 17(పీపుల్స్ డైరీ) :** ప్రపంచ పరిశుభ్రత శ్రామికుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఊర్కొండ మండలంలో నవ భారతి అసోసియేషన్ ఫర్ ఎడ్యుకేషన్ హెల్త్ గేమ్స్ ఆర్ట్స్ అండ్ రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు సంయుక్త ఆధ్వర్యంలో ఊరుకొండ గ్రామ పంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులైన బ్యాగరీ శంకరమ్మ,బ్యాగరి పద్మ,ధార జంగయ్య,బ్యాగరి చంద్రయ్య,లను ఊరుకొండ గ్రామ పెద్దలచే నలుగురిని ఘనంగా సన్మానించి,చిరు కానుకను బహుమతిగా ఇచ్చి కార్మికులను అభినందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు,మాజి సర్పంచ్ మాట్లాడుతూ,,,గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు ఎన్నో రకాల సేవలు అందిస్తూనే,ప్రజల మధ్య ఉండటంతో పాటు ఎన్నో ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని గుర్తు చేశారు. పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని,వారికి ఎంత చేసిన తక్కువే అని,సేవలను కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు పంజుగుల కృపయా,ముదేటి పర్వతాలు,కొమ్ము లాలయ్య,కంతం శ్రీశైలం,బండారు బాలయ్య,బాలస్వామి,ప్రసాదు,భాస్కర్,తేజ,చాకలి లక్ష్మయ్య, ఆకుల కుమార్,నేరెళ్లపల్లి ఆంజనేయులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్**

**విద్యా అధికారి కిరణ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**



**రంగారెడ్డి,జూన్17(పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్ చేస్తున్నారు... ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై మంగళవారం జిల్లేడ్ చౌదరిగుడా మండల విద్యాధికారి కార్యాలయంలో మండల విద్యాధికారి కిరణ్ కుమార్ రెడ్డికి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఈనెల12నుంచి పాఠశాలలు పునప్రారంభంకావడం జరిగిందని, పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజనం,యూనిఫామ్, ఇవ్వడంతో పాటు మౌళిక వసతులైన మూత్రశాలలు,మరుగుదొడ్లు,ఉపాధ్యాయులకొరత,బోధనేతరసిబ్బందినినియమించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాహుల్,ఆకాష్ చౌహన్,శ్రీను,నరేష్ పాల్గొన్నారు.

# అంగన్వాడీలోనే ప్రారంభ బాల్య సంరక్షణ,విద్య శిక్షణ

**చింతకుంట గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంలో పూర్వ ప్రాథమిక పాఠశాల**

**హాజరైన ఐసిడిఎస్ అంగన్వాడీ సూపర్వైజర్ గీత**



**రంగారెడ్డి,జూన్17(పీపుల్స్ డైరీ):** ప్రారంభ బాల్య సంరక్షణ మరియు మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల వరకు పిల్లలకు సమగ్ర,అభివృద్ధిపై దృష్టి పెడుతుందని అన్నారు ఐసిడిఎస్ అంగన్వాడీ సూపర్వైజర్ గీత. జిల్లేడు చౌదరి కూడా మండలం వేప కుచ్చుతండా అంగన్వాడీ కేంద్రంలో నూతనంగా చేరిన చిన్నారులకు పోషకహారం, పరిశుభ్రతపై అంగన్వాడీ టీచర్,ఆయాలకు సూచనలుచేశారు. ఈసందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ... చిన్నారులు ఆటపాటల ఆధారిత కార్యకలాపాల ద్వారా వారి శారీరక భావోద్వేగ సామాజిక అభిజ్ఞ, సృజనాత్మకత,నైపుణ్యాలను పెంపొందిస్తుందని సూచించారు. ఇది జీవితాంతం నేర్చుకోవడం మరియు శ్రేయస్సు కోసం బలమైన పునాది వేస్తుంది అని అన్నారు. సామాజిక నైపుణ్యాలను పెంపొందించడం నేర్చు కోవడానికి ఉత్సాహాన్ని ప్రోత్సహించడం కృషిని సమగ్ర అభివృద్ధిని మరియు వయసుకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం పై ఈసీసీఈ డే ను దృష్టి పెడుతుందని ఐసిడిఎస్ అంగన్వాడి సూపర్వైజర్ గీత వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్వాడీ టీచర్లు,వసంత, పుష్ప, సోనా, ఆయమ్మలు అంజలి, శివమ్మ, గ్రామ గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో ప్రత్యక్ష సంభాషణ



**జిన్నారం,జూన్17(పీపుల్స్ డైరీ):** సంగారెడ్డిజిల్లా పఠాన్ చేరు నియోజకవర్గం జన్నారంమండలం,సంగారెడ్డిజిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆదేశాల మేరకు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో,జిన్నారం మండలం మాదారం కొలన్ అనంతరెడ్డి గార్డెన్‌లో సమావేశం జరిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎం.రఘు నందన్‌రావు, కరీంనగర్ ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజిరెడ్డి,రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ 11సంవత్సరాల సుపరిపాలన నేపథ్యంలో,మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతులకు,అనుకూల నిర్ణయాలు రైతు సంక్షేమ పథకాలను రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు ఆదెల్లిరవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి వెంకటనరసింహారెడ్డిపోచారం రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శులు కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి,మాణిక్ రావు,వివిధ మండలాల అధ్యక్షులు జిల్లా రాష్ట్ర నాయకులు రైతుసంఘాలఅధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# తీరిన 25 ఏళ్ల కల..వారం రోజుల్లోనే సమస్య పరిష్కారం

**పాపిరెడ్డిగూడలో హైవోల్టేజ్ భయానికి పుల్ స్టాప్**
**11కేవీవిద్యుత్ తీగలతొలగింపు,**
**గ్రామస్థుల హర్షాతిరేకం**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు**
**తెలిపిన గ్రామస్తులు,వివిధ పార్టీల నాయకులు.**

**రంగారెడ్డి, జూన్ 17(పీపుల్స్ డైరీ) :** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో ఓ కీలక సమస్యకు వారం రోజుల్లోనే పరిష్కారం దొరకడం ఆశ్చర్యకరం. ఇళ్ల పైనుండి నడుస్తున్న 11కిలో వోల్ట్ విద్యుత్ తీగలు గ్రామ ప్రజల జీవనాన్ని భయాందోళనకు గురిచేస్తున్న పరిస్థితిలో, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఈ సమస్యకు ముగింపు లభించింది. ప్రజల నిత్యజీవితాన్ని ప్రభావితం చేస్తున్న ఈసమస్య తక్షణమే పరిష్కరించ బడటంతో గ్రామస్థులు సంతోషంతో ఉబ్బితబ్బిబ్ అయ్యారు.

**విద్యుత్ తీగల ముప్పు-భయంతో నివాస జీవితం**

పాపిరెడ్డిగూడలో సుమారుగా 30 ఇళ్లపై నుంచి నడుస్తున్న 11 కేవీ హై వోల్టేజ్ విద్యుత్ తీగలు గత కొన్ని సంవత్సరాల కాలంగా గ్రామస్థుల ప్రశాంత జీవితంపై మబ్బులా మారాయి. విద్యుత్ తీగలు అతి సమీపంలో ఉండటంతో వర్షాకాలంలో మరింత ప్రమాదం ఏర్పడే పరిస్థితి తలెత్తింది. ఇంటి పైకప్పులపైకి ఎవరూ వెళ్లలేరు, పిల్లలు ఆడలేరు,ఇంట్లో ఉండే వారంతా గుండెల్లో భయం తో జీవించాల్సిన దుస్థితి ఏర్పడింది.



**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతిపత్రం – వేగంగా స్పందించిన ప్రజాప్రతినిధి**

ఈ సమస్యను పరిష్కరించాలనే సంకల్పంతో గ్రామస్తులు ఏకమై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు తమకు ఎదురవుతున్న సమస్యను వినిపిస్తూ, భవిష్యత్తులో తలెత్తే ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే ప్రజల భద్రతకు తనకెలాంటి లోటు లేదని, సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగారు.

**వేగవంతమైన కార్యాచరణువారం రోజుల్లో తీగల తొలగింపు**

వినతిపత్రం అందిన వారం రోజుల్లోనే, సంబంధిత అధికారులు 11 కేవీ విద్యుత్ తీగల మార్గాన్ని మార్చి,గ్రామస్థుల ఇళ్లపై నుంచి తొలగించారు. ఇది గ్రామంలో ఒక కీలకమైన మైలురాయిగా నిలిచింది. విద్యుత్ తీగలు తొలగించబడిన తర్వాత,ఊరంతా హర్షాతిరేకంతో నిండి పోయింది. ప్రజల సమస్యను అర్థం చేసుకుని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజాప్రతినిధిగా ఆదర్శం**

ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు స్పందిస్తూ... ఎప్పుడైనా ఎన్నికల సమయంలోనే నాయకులు వస్తారని మేము అనుకున్నాం...కానీ ఇప్పుడు సమస్య చెప్పగానే వారంరోజుల్లోనే పరిష్కారం జరిగిందంటే...ఇది నిజమైన ప్రజాసేవ. ఇలాంటి నాయకుడు తమకు ఉన్నాడని గ్రామస్థులు గర్వంతో చెప్పారు. సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు,సహకరించిన మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# రైతన్న... మళ్ళీ మోసపోతే గోస పడతారు



శాయంపేట, జూన్ 17 (పీపుల్స్‌డైరీ) : స్థానిక సంస్థల ఎన్నికల కోసం రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి రైతు భరోసా ఎర వేస్తున్నారని పిఏసియస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శాయంపేట మండలం మైలారం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతుల గోసను పట్టించుకోకుండా మొద్దు నిద్రలో రేవంత్ ఉన్నారని విమర్శించారు. 18 నెలల్లో 600 పైగా రైతులు ఆత్మహత్యలు జరిగాయని, 18 నెలల కాంగ్రెస్ పాలనలో 4 దఫాల రైతు భరోసాకు ముఖ్యమంత్రి ఎగనామం పెట్టారన్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు ఆఖర్లో కేసీఆర్ రైతు బంధు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఓట్లు వేయించుకుందన్నారు. ఆ తర్వాత రైతు భరోసాపై కేబినెట్ కమిటీ అని సంవత్సరం పాటు కాలయాపన చేశారని విమర్శించారు. ఈ ఏడాది జనవరి 26న రైతుల ఖాతాల్లో టకీ టకీమని పైసలు పడతాయని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశారన్నారు. నేటికీ 25% రైతుల ఖాతాల్లో రైతు భరోసా పైసలు పడలేదన్నారు. రైతు రుణమాఫీ ఒక బోగస్ అని, ఇప్పుడు మళ్ళీ ఓట్ల కోసం స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా ఇవ్వడానికి సిద్ధంగా ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు.

# గ్రానైట్ పరిశ్రమలలో కార్మిక చట్టాలు అమలు చేయాలి

**ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు**



**ఎల్కతుర్తి జూన్ 17 (పీపుల్స్ డైరి)** గ్రానైట్ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల జీవితాలు వెట్టిచాకిరి కంటే అధ్వానంగా మారిపోతున్నాయని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొంకూరిరాజు అన్నారు. ఎల్కతుర్తి ప్రాంతంలో సుమారుగా 60కిపైగా గ్రానైట్ పరిశ్రమలు ఉన్నప్పటికీ అందులో పని చేస్తున్న కార్మికులు పొట్టకూటి కోసం వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన నిరుపేద శ్రామికులు నేరుగా ఫ్యాక్టరీ యజమాన్యాలు లేబర్ రిక్రూట్మెంట్ చేయకుండా గుత్తేదారుల ఆధీనంలో కార్మికులు పనిచేసేలా ఒప్పందంకుదుర్చుకుంటున్నాయిదీనివలనఫ్యాక్టరీ యజమాన్యాలు కార్మిక చట్టాలను అమలు చేయడంలేదు ఇతర రాష్ట్రాల నుండి పొట్టకూటి కోసం వచ్చిన నిరుపేద శ్రామికులచే వెట్టి చాకిరి చేపిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంలేదు పని సమయాలలో కార్మికుల ఆరోగ్య రక్షణ కొరకై సేఫ్టీ కిట్స్ సమకూర్చలేకపోతున్నారు కనీసం పరిశుభ్రమైన త్రాగునీరు యజమాన్యాలు అందించడం లేదని అన్నారు నిత్యం దుమ్ము ధూళి రాళ్ల మధ్య ప్రమాదకరమైన పరిస్థితులలో పనిచేసే కార్మికులకు ఒక హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయకపోవడం గ్రానైట్ పరిశ్రమ యాజమాన్యాల వివక్షపూరితమైన దోపిడీకి అణిచివేతకు నిదర్శనం అన్నారు. నిరంతరం పర్యవేక్షించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మొద్దు నిద్రపోతుంది సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రానైట్ పరిశ్రమలలో పనిచేస్తున్న నిరుపేద శ్రామికులకు కార్మికచట్టాలు వర్తింపజేసేలా తగుచర్యలుతీసుకోవాలని ప్రభుత్వనిబంధనలుపాటించనిఫ్యాక్టరీ యజ మాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# టీబి ఛాంపియన్ శిక్షణ కార్యక్రమం

**వీణవంక జూన్ 17( పీపుల్స్ డైరీ)** డిఎంహెచ్ఓ, డీటీసీఓ ఆదేశాల మేరకు క్షయ నివారణ విభాగం,ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్-టీబి అలర్ట్ ఇండియా వారి సహకారంతో వీణవంక పీహెచ్‌సి మెడికల్ ఆఫిసర్ డాక్టర్ వరుణ ఆధ్వర్యం లో మండల పరిషత్ కార్యాలయంలో టీబి చాంపియన్స్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పీహెచ్‌సి మెడికల్ ఆఫిసర్ డాక్టర్ వరుణ మరియు రోసోర్స్ పర్సన్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ మేనేజర్ సురేందర్ హాజరుకావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట టీయుఎస్‌టీఎస్ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడేవారు తగు జాగ్రత్తలు వహించడం వల్ల ఇతరులకు వ్యాధి సంక్రమించకుండా ఉంటుందని సూచించారు ప్రభుత్వం క్షయవ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ వహించకూడదు వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ మేనేజర్ సురేందర్ మాట్లాడుతూ భారత ప్రధాని ఆదేశాల మేరకు 2025నాటికి మన దేశంలో టీబిని లేకుండా చేయడానికి అందరు టిబి వ్యాధి పైన అవగాహన కలిగి వుండాలని మంచి ఆహారం తీసొకొవాలని వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములు కావడం ద్వారా భారత దేశంలో టీబివ్యాధిని అంతమొందించవచ్చని సూచించారు. ఈటీబి ఛాంపియన్ శిక్షణా కార్యక్రమం కొరకు హెల్త్ సబ్ సెంటర్ వారీగా పీహెచ్‌సి సిబ్బంది సహకారంతో క్షయ వ్యాధితో పోరాడి గెలిచిన వారిని ఎంపిక చేసి వారికి క్షయ వ్యాధి నివారణపై శిక్షణ ఇస్తున్నామన్నారు,శిక్షణ అనంతరంవారిచే గ్రామాలలో టిబి వ్యాధి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని మరియు గ్రామంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిలో ధైర్యం నింపుతూ వారిని వ్యాధినుండి విముక్తులను చేయడం జరుగుతుంది అని డాక్టర్ వరుణ తెలిపారు. జిల్లా క్షయ నివారణ విభాగం, జెనరల్ హెల్త్ సిబ్బంది,ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ సమన్వయంతో ఈటీబి ఛాంపియన్ /కమ్యూనిటీ ఎంగేజిమెంట్ కార్యక్రమాల ద్వారా ప్రజలలో టీబి వ్యాధిపైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ కరీంనగర్ జిల్లాను క్షయవ్యాధి రహితజిల్లాగా మార్చడమే ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం అని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టియు ఎస్‌టీఎస్ శ్రీనివాస రెడ్డి,హెల్త్ సూపెర్వైజర్ శ్రీధరాచారి ,ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ సిబ్బంది గీతాంజలి, తిరుపతి ఏఎన్ఎంలు ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.





# బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్ 42% శాతం పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

**మేమెంతో ..మా వాటా అంతా... బీసీలంతా మహాదీక్షకు తరలిరావాలి**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సామాజిక ప్రజా సేవకులు వలస సుభాష్ చంద్ర బోస్ నేత**



**హుస్నాబాద్,జూన్ 17,( లి పీపుల్స్ డైరీ) :** సిద్దిపేటజిల్లా హుస్నాబాద్ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సామాజిక ప్రజా సేవకులు వలస సుభాష్ చంద్ర బోస్ నేత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థ 42 శాతం రిజర్వేషన్ అమలు తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలు రిజర్వేషన్ పక్క అమలు చేయాలని దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మేమెంతో మా వాటా అంతా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రిజర్వేషన్ శాతాన్ని 42% అసెంబ్లీలో తీర్మానం చేయడం శుభపరిణామం అని ఆచరణలో మాత్రం రిజర్వేషన్ నిర్లక్ష్యం చేస్తే గుణపాఠం తప్పదని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వంతో పోరాడి 9 షెడ్యూల్లో చేర్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు రాజకీయ పార్టీలకు ఒత్తిడి పెంచేందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18న ఇందిరా పార్కు ధర్నా చౌక్ దగ్గర మహా దీక్ష చేపడుతున్నట్టు అధిక సంఖ్యలో బీసీ కుల సంఘ నాయకులు అధిక సంఖ్యలో రావాలని ఆయన పిలుపునిచ్చారు లేదంటే బీసీలమంతా ఏకమై గ్రామ గ్రామాన ఉద్యమం చేపడతామని ఆయనే పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న వెనుకబడి వర్గాలు రాజ్యాధికార స్థానంలో వారి స్థానం ఎక్కడ ఉంది ఆయనే ప్రశ్నించారు ఉద్యమాల ద్వారానే హక్కుల సాధించుకోవడం జరుగుతుందని పోరాటానికి బీసీలందరం ఐక్యతతో ముందుకు వెళ్దామని వలస సుభాష్ చంద్ర బోస్ నేత పేర్కొన్నారు.

# ఏకగ్రీవంగా టౌన్ మహిళా అధ్యక్ష కమిటీ ఎంపిక

**హాజరైన అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప,మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి.**



**రంగారెడ్డి,జూన్ 16(పీపుల్స్ డైరీ) :** టౌన్ బీసీ సేనటౌన్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మూడో వార్డులో జరిగిన మహిళ కమిటీ ఏర్పాటు చేశారు. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... షాద్‌నగర్ టౌన్‌లో బీసీ కమిటీ చేస్తానని, ప్రతి మహిళా ముందుకు రావాలని 75 సంవత్సరాలుగా వెనుకంజలో ఉన్న మనం ఇప్పుడైనా ముందుకు వచ్చి సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని మహిళలందరినీ మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి మహిళకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలు అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ టౌన్ ప్రధాన కార్యదర్శి బాలమణి నందిగామ ఉపాధ్యక్షులు నర్సింలు మహిళలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళా కమిటీ.!

ఆధ్యక్షరాలుగాజీ.వినోద,గుదేల వినోదగౌడ్,ప్రధానకార్యదర్శిగాకే.పదర్యక్రముర్రి, ఉపాధ్యక్ష రాలుగా ఇసనగారి స్వాతి,కార్యదర్శిగా పాలాది స్రవంతి,సహాయకార్యదర్శిగా ఇసనగారి నవనాశ,కోశాధి కారిగా కమ్మారి సుమతి చారీ లను ఎన్నుకున్నారని తెలిపారు.


# చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ




**రంగారెడ్డి,జూన్ 17(పీపుల్స్ డైరీ):** ఉద్యమకారిణి,వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకై కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మండల రజక సంఘం నాయకులు మండల కేంద్రంలోభూమిపూజకార్యక్రమంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్,నాయకులు బిస కరుణాకర్ రెడ్డి , యెన్నం శ్రీధర్‌రెడ్డి, లంకాలసురేష్ రెడ్డి , వై. గిరి యాదవ్ , యస్. రూప్లా నాయక్ , శ్రీకాంత్ రెడ్డి, కడ్తాల శ్రీధర్, నర్సింహా, శ్రీను,రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజులు వసూలు

**మండల విద్యాధికారికి వినతి పత్రం...విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు....**





**హుస్నాబాద్,జూన్ 17,( పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్ పట్టణంలో ప్రైవేట్ స్కూలులో పుస్తకాలు, టై,బెల్టు, డ్రెస్సులు పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ముక్కు పిండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. రెండవ తరగతి చదువుకునే విద్యార్థికి ఆల్ ఫోర్స్ పాఠశాలలో ఐదు వేలు వసూలు చేస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు తెలపడం జరిగింది. అదేవిధంగా పట్టణంలో ఉన్న అన్ని ప్రైవేట్ స్కూళ్లలో ఇదే రకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేయడం జరుగుతుంది. కొనుగోలు చేసిన పుస్తకాలకు కావచ్చు వివిధ మెటీరియల్ కు బిల్లులు కూడా ఇవ్వడం లేదు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కడ మేము నిజం చెబితే మా పిల్లలను ఇబ్బంది పెడతారని మాట్లాడలేని పరిస్థితి స్పష్టంగా కనబడుతుంది. కావున ఇట్టి విషయంలో మండల విద్యాధికారికి బుక్ స్టాల్ లో నిలువ చేసిన వివిధ పాఠశాలల పుస్తకాలను, మెటీరియల్ తనిఖీ చేయాలని బీఎస్పీ పార్టీ పక్షాన ఫిర్యాదు చేయడం జరిగింది. అధిక ఫీజులతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ స్కూలు చాలా మెరుగ్గా ఉన్నాయి. దయచేసి అందులో చేర్పించండి. అని ఈసందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాం. కార్యక్రమంలో బిఎస్పిపార్టీ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్, జిల్లానాయకులు ఎలుగందుల శంకర్, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు గొర్ల సాంబరాజు, మొగిలి పాక శ్రీనివాస్, రమేష్,మహేష్ పాల్గొన్నారు.

# హుస్నాబాద్ పట్టణంలో 100 రోజుల కార్యక్రమం

**పురపాలక సంఘ కమిషనర్ టీ మల్లికార్జున్**

**హుస్నాబాద్, జూన్ 17, ( పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్ పట్టణంలో కరీంనగర్ రోడ్‌లో సివిల్ హాస్పిటల్ ముందు ఉన్న పబ్లిక్ టాయిలెట్ ను పర్యవేక్షించడం జరిగింది. అనంతరం వస్త్ర వ్యాపార యజమానులు, దుకాణ యజమానులు, ట్రేడర్స్, చికెన్ మటన్ షాప్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకూడదని, చెత్తను వేరు చేసి పురపాలక సంఘవాహనానికి అందించాలని, వ్యాపారస్తులందరూ స్వచ్ఛతకు సహకరించాలని,స్వచ్ హుస్నాబాద్‌లో భాగస్వాములు కావాలని, చికెన్,మటన్ వ్యర్థాలను సాయంత్రం వచ్చే వాహనానికి మాత్రమే అందించాలని తెలియజేశారు. పట్టణ ప్రజలందరూ బయటకు వచ్చినప్పుడు బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదని, పబ్లిక్ టాయిలెట్స్ ని వాడాలని, మార్కెట్‌కి వెళ్లేటప్పుడు జ్యూట్ బ్యాగులు తమ వెంట తీసుకెళ్లాలని తెలియజేయడం జరిగింది. ఈ రోజు 14వ వార్డులో చిత్త విభజనపై అవగాహన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వస్త్ర వ్యాపార సంఘం ప్రెసిడెంట్ రాజయ్య , కిరాణా వర్తక సంఘం ప్రెసిడెంట్ శ్రీధర్ , అసిస్టెంట్ ఇంజినీర్ పృధ్వి , ఇన్చార్జి మేనేజర్ సంపత్ రావు , సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం గారు, పర్యావరణ అధికారి రవికుమాం, వార్డ్ ఆఫీసర్లు, బి ఎఫ్ టి సిబ్బంది నవీన్,ఆఫీస్ సిబ్బంది మరియు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
బుధవారం, 18 జూన్ 2025
సంపుటి : 15, సంచిక : 46


# రైతు బంధు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపిటిసి వాసాల రామస్వామి**



**జమ్మికుంట జూన్ 17 పీపుల్స్ డైరీ)** రైతుబంధు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, మాజీ ఎంపీటీసీ వాసలా రామస్వామి, ఇసందర్భంగా మాట్లాడు తూ.. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులు సాగు చేసిన అన్ని ఎకరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, పంటకు ఎకరాకు 6 వేలు చొప్పున సోమవారం రైతు నేస్తం కార్య క్రమంలో పాల్గొని రైతుబందు నిధులు విడుదల చేయడం పట్ల దన్యవాదాలు తెలుపుతున్నం అని జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు, తనుగుల తాజా మాజీఎంపీటీసీ వాసలా రామస్వామి మాట్లాడారు.ప్రస్తుత పంటసాగు ప్రారంభించిన రాష్ట్రవ్యాప్త రైతులకు ఈ బెట్టుబడి సహాయం ఎంతో లబ్ధి చేకూరుతుందని రామస్వామి అన్నారు. నిజానికి రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు.

# రేవంత్ రెడ్డి పాలనలో రారాజులుగా రైతు సోదరులు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు..యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్,, మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్..**



**జమ్మికుంట,జూన్17(పీపుల్స్ డైరీ)** రేవంత్‌రెడ్డి పాలనలో రారాజులు రైతు సోదరులు అంటూ హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, మాట్లాడారు. వానాకాలం రైతుబరోసాని విడుదల చేసిన సర్కార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఒక్కరోజులోనే 2349.83 కోట్ల రూపాయల రైతు బరోసా ఇచ్చారన్నారు.41.25 లక్షలమంది రైతులకు లబ్ధి చేకూరింది అని మాట్లాడారు.ఎకరంలోపు రైతులకు రూ 812.6 కోట్లు విడుదల చేశారని తెలిపారు.రెండు ఎకరాల వరకు రూ 1537.2 కోట్లు చెల్లించరన్నారు.మొత్తంగ రెండు ఎకరాలలోపు ఉన్నటువంటి రైతులకు రైతు బరోసా విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్,జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్ ఎన్ఎస్యుఐ టౌన్ ప్రెసిడెంట్ బిసాడి వంశీ, యూత్ నాయకులు గోలి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్‌ను రెన్యువల్ చేయాలి

**డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్ నిర్మల్ జిల్లా జనరల్ సెక్రెటరీ మాతంగి రాజు**



**నిర్మల్ జిల్లా, బైంసా,జూన్ 17( పీపుల్స్ డైరీ):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ గెస్ట్ లెక్చలేర్ల సేవలు అమూల్యమైనవి. విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూనే చాలీచాలని జీతాలతో, అంకితభావంతో, బోధిస్తున్న డిగ్రీ గెస్ట్ లెక్చలర్ల సేవలను కొనసాగించాలని డిగ్రీ గెస్ట్ లెక్చలర్ల అసోసియేషన్ నిర్మల్ జిల్లా జనరల్ సెక్రటరీ మాతంగి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో ఉన్నత విద్యా మండలి ఆదేశానుసారం అకాడమిక్ క్యాలెండర్‌లోభాగంగానెల4 తేదీనుంచిరాష్ట్రంలోని10ప్రభుత్వ విశ్వవిద్యాలయాల పరిధిలో ఉన్న 149 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ తృతీయ సంవత్సర తరగతులు ప్రారంభమైనవి. జూలై 2 నుంచి మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులు ప్రారంభమైనవి అని తెలిపారు.ఈ డిగ్రీ కళాశాలల్లో 30శాతం నుంచి 90శాతం వరకు బోధన గెస్ట్ లెక్చలర్లపై ఆధారపడి నడుస్తున్నాయి అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఇప్పటివరకు ఫైనాన్స్ అప్రూవల్, గెస్ట్ లెక్చలర్ నియామక నోటిఫికేషన్ ఇవ్వకపోవడంతో విద్యార్థులకు పాఠశాలల ప్రారంభం ఆలస్యంఅవుతుందని తెలిపారు.కాబట్టి గతఐదు ఆరు సంవత్సరాలుగా బోధనచేస్తున్న సేవలను వెంటనే రెన్యువల్ చేయాలని తద్వారా విద్యార్థులకు సమయానుకూలంగా సిలబస్ పూర్తి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యఅందేలా చూడాలని ప్రభుత్వాన్ని, ప్రత్యేకించి ఉన్నత విద్యా కమిషనర్, విద్యాశాఖ కార్యదర్శిని కోరారు.

# రైతులకు సకాలంలో సరిపడే ఎరువులు విత్తనాలు అందేలా చూడాలి

**నకిలీ విత్తనాలు అమ్మే వారి పై చర్యలు తీసుకోవాలి**

**బిఆర్‌యస్‌పార్టీ మండల ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ**



**సైదాపూర్,జూన్17(పీపుల్స్ డైరీ)** వర్షాకాలంసీజన్ ప్రారంభం కానున్న దశలో రైతులకు సరిపడే ఎరువులు మరియు విత్తనాలుఅందుబాటులోఉంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఇప్పటికే హుస్నాబాద్ ప్రాంతం సైదాపూర్ మండలంలో అక్కడక్కడ ఈ మధ్య కురిసిన వర్షాలకు దుక్కులు దున్నకుని భూమినీ సాగు చేసుకుంట్టున్నారు. జూన్ మాసంలో ఎక్కువ వ్యవసాయ పనులు ప్రారంభం ఆయె అవకాశాలు ఉన్నాయి వ్యవసాయ శాఖ అధికారులు సాగు పంట నివేదికలు తీసుకొని దాని తగ్గట్టు గా హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని మండలాలకు ప్రాంత రైతులకు ఎరువుల, విత్తనాల కోరుత రాకుండా చూడాలి అదేవిధంగా హుస్నాబాద్ ప్రాంతం ఎటు చుసిన నాలుగు జిల్లాల సరిహద్దుల లో ఉన్నది కాబట్టి నకిలీ విత్తనాల పై నిఘా పెంచి నకిలీ విత్తనాలు అమ్మే వారి పై చర్యలు తీసుకొని రైతులు మోసపోకుండా చూడాలని కోరుతున్నాం. అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణలలో ఎరుపు, విత్తనాలు బ్లాక్ చేయకుండా స్టాక్ ల పై ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని కోరుతున్నాం. అదేవిదంగా గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో వుండే విధంగా చూసి రైతు ల సమస్య లు పరిష్కారం చేయాలని ఒక్క ప్రకటనలో ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.

# ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్‌గా రేణిగుంట్ల బిక్షపతి



**భీమదేవరపల్లి,జూన్17(పీపుల్స్‌డైరీ):** భీమదేవర పల్లి మండలంలోనిగ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ నూతన కమిటీలను వేయడానికిజిల్లానాయకత్వంభీమ దేవర పల్లిలోని నూతనంగా ఇన్చార్జ్,కో ఇంచార్జ్ లను నియమించారు ఇన్చార్జ్‌గా రేణిగుంట్ల బిక్షపతి, కో ఇంచార్జ్‌గా నాగిళ్ల చందర్ నునియమించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేయడం కోసం నూతన కమిటీల ఏర్పాటు కోసం నూతనంగా మండలఇంచార్జ్‌లను ఎన్నుకున్నట్లు జిల్లానాయకులుతెలిపారు. జిల్లా నాయకులుబండారిసురేందర్‌మాదిగ,సుకుమార్‌మాదిగ, కందుకూరి సోమన్న మాదిగ, శుభమేశ్వర్ నాయకత్వంలోఇంచార్జ్‌లనుఎన్నుకున్నారు.కార్యక్రమంలోసీనియర్‌నాయకులు సికసురేష్ సురేష్,ప్రవీణ్,పాపక్క,స్వామి,మహేందర్, అఖిల్,శ్రీనివాస్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# మండల టిడిపి పార్టీ నూతన కమిటీ ఎన్నిక

**టిడిపి మండల పార్టీ అధ్యక్షునిగా ఏశబోయిన ఎల్లయ్య**

**ప్రధాన కార్యదర్శిగా బోడకుంట్ల సత్యనారాయణ**



**కేసముద్రం జూన్ 17(పీపుల్స్ డైరి)** మున్సిపాలిటీలోని హరిహర గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం మహబూబాబాద్ పార్లమెంట్ అడహక్ కమిటీ కన్వీనర్‌గా కొండపల్లి రామచందర్‌రావు అధ్యక్షత వహించగా రాష్ట్రటిడిపిపార్టీ పరిశీలకులుగా యనాల అనంతరెడ్డి హాజరై కేసముద్రం టిడిపి మండల పార్టీ ఎన్నికలను నాయకుల, కార్యకర్తల మధ్య ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించారు. కేసముద్రం టిడిపి మండల పార్టీ అధ్యక్షునిగా ఏశబోయిన ఎల్లయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య,రాష్ట్ర మాజీ కార్యదర్శిలు ఎండి. ఇమామ్, వెంకటనారాయణ, మహబూబాబాద్ పార్లమెంటు మాజీ అధికారప్రతినిధిప్రేమ్ చంద్,కొరివి మండల పార్టీ అధ్యక్షుడు వీరస్వామి, మహబూబాబాద్ మాజీమండలపార్టీ అధ్యక్షుడు బొమ్మవెంకటేశ్వర్లు హాజరైనారు. మండలపార్టీ ఉపాధ్యక్షులుగా యాసారపు నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా బోడకుంట్ల సత్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శులు గూడేలు ముత్తయ్య,గుగులోత్ లక్ష్మణ్,భూక్య లచ్చిరాం, కార్యదర్శులుగా ఆవుల సారయ్య,షేక్ దలాల్ షరీఫ్ కోశాధికారిక గుర్రాల స్వరూపాలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా ఎన్నికైన యశోబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ.మండల కేంద్రంలో టిడిపి పార్టీని మరింత బలోపేతం చేసి అభివృద్ధి దిశగా నడిపిస్తూ రానున్న స్థానిక ఎన్నికలలో టిడిపిని మంచి స్థానంలో నిలిపేలా కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా మండల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యక్ష కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# ఇండ్లు ఉన్నవారికేనా... ఇందిరమ్మ ఇండ్లు...?

**- జరగనున్న స్థానిక ఎన్నికలలో బుద్ధి చెప్తాం...**

**- ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి జెల్లంపల్లి పవన్**



**కేసముద్రం జూన్ 17 (పీపుల్స్ డైరి)** అసలైన నిరుపేదలకు అన్యాయం చేసి ఇండ్లు ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించిన నాయకులకు జరగనున్న స్థానిక ఎన్నికలలో ప్రజలు కచ్చితంగా బుద్ధి చెప్తారని ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి జెల్లంపల్లి పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు... రాష్ట్ర ప్రభుత్వం ఎల్1, ఎల్2,ఎల్3 ప్రకారం అర్హులను గుర్తించి అసలైన నిరుపేదలకు న్యాయం చేస్తామని చెప్పి నేడు ఇండ్లు ఉన్నవారికి కేటాయించడం సిగ్గుచేటు అన్నారు.ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందేంటి అసలు చేస్తున్నది ఏంటి అని నిలదీశారు. మండల వ్యాప్తంగా సొంతింటి కల సహకారం అవుతుందని ఎదురుచూసిన నిరుపేదలకు నాయకుల రూపంలో రాబందులవలె వచ్చి వారి ఆశలను అడియాశలు చేశారన్నారు. లబ్ధిదారులను గుర్తించే బాధ్యత అధికారులకు ఇవ్వకుండా ఇందిరమ్మ కమిటీలకు ఇవ్వడంతో అసలైన నిరుపేదలకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కమిటీలు ఇండ్లు ఉన్నవారికి,కాంగ్రెస్ నాయకులకే కేటాయించి అసలైన నిరుపేదలకు అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్దో గొప్పో ఇండ్లు ఉన్న వారికే ఇండ్లు కేటాయించారని అస్సలు ఇండ్లు లేని వాళ్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఖచ్చితంగా జరుగునున్న స్థానిక ఎన్నికలలో నిరుపేద ప్రజలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.


# స్థానిక ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులను గెల్పించండి

**ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి సహకరించండి... డా జాడి రామరాజు నేత**



**ఏటూరునాగారం జూన్17(పీపుల్స్‌డైరీ):** కన్నాయిగూడెం మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మంగళవారం విలేకరుల సమావేశంలో డా జాడి రామరాజు నేత హాజరై మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులను గెల్పించి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కి సహకరించాలని అన్నారు అదేవిదంగా మైదాన ప్రాంత నాయకురాలు నాటి ఎమ్మెల్యే నేటి పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి ప్రతిపక్ష పార్టీ నాయకురాలు గా ఉన్నప్పుడు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి ఏజెన్సీ ప్రాంతలైన కన్నాయిగూడెం, ఏటూరునాగారం మంగపేట, తడ్వాయి ఆదివాసీ దళిత బహుజన వర్గాల రైతులకు సాగునిరు, త్రాగునిరు ఇవ్వకుండా దూరప్రాంతాలకు తరలించుకు పోతున్నారని మాట్లాడిన నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి అధికారం రాగానే దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ములుగు ప్రాంత రైతుల కళ్ళలో ఆనందం చూడడం కోసం తరలించుకొని వెళ్ళింది. ఏజెన్సీ ఆదివాసీ దళిత బహుజన వర్గాల రైతుల కళ్ళలో కారం చల్లిందని అన్నారు. ఇప్పటికైనా ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలు ఆలోచించండి. అడ్వర్టైజింగ్ చేసుకుంటూ ఓట్లు పొంది అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటలు మర్చి పోయి నిరుపేదలకు సంక్షమా పథకాలు అందకుండా అడ్డుపడుతు దళిత బంద్ ఇందిరమ్మ ఇండ్లు వాళ్ళ కుటుంబాలకే ఇచ్చు కుంటూ నిరుపేదలైన కుటుంబాలకు సంక్షమా ఫలాలు అందకుండా చేస్తున్న కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నాయకులు కావాలా నిరుపేదలైన ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల కు సంక్షమా పథకాలు అందచేయ్యడమే లక్ష్యాంగా పనిచేస్తున్నా బీజేపీ పార్టీ కావాలో ప్రజలే తెలుసుకోవాలని అన్నారు అదేవిదంగా మైదాన ప్రాంత నాయకుల ఆదేశాల మేరకు పనిచేస్తూ జెండాలు మోస్తూ జేజేలు కొడుతూ ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాలహక్కులను మదన ప్రాంత నాయకులకు తాకట్టు పెడుతూ ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్నా కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీ లు కావాలో ఒక్కసారి అర్థం చేసుకొని ఆలోచించుకొని ఈ ప్రాంత అభివృద్ధి కోసం వావర్నిశలు కృషి చేస్తున్నా బీజేపీ బలపర్చిన అభ్యర్థులను గెల్పించండి కేంద్ర ప్రభుత్వ ప్రవేశం పెట్టిన పథకాలు మన ప్రాంతాల లో ప్రతి కుటుంబానికి అందె విదంగా చూస్తానని అన్నారు.

# మూతపడిన పాఠశాలను పునః ప్రారంభించిన విద్యాధికారి ఎస్ శోభారాణి



**వీణవంక జూన్17( పీపుల్స్ డైరీ)** మండలం లోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన పాఠశాల గత సంవత్సరం మూతపడిన ఎంపియుపిఎస్ పాఠశాలను ఈరోజు పున ప్రారంభించారు . ఈసందర్భంగా మండల విద్యాధికారి ఎస్ శోభారాణి మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత దుస్తులు మధ్యాహ్న భోజనం నాణ్యమైనటువంటి విద్యను అందిస్తున్నారు కాబట్టి తల్లిదండ్రులందరూ కూడా విద్యార్థులను పాఠశాలలోకి పంపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సంపత్ కుమార్ చారి మాజీ సర్పంచ్ జ్యోతి సురేందర్ రెడ్డి ఉపాధ్యాయురాలు జ్యోతి గ్రామ కార్యదర్శి మరియు సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో పందుల సంచారాన్ని అరికట్టాలి

**రెవిన్యూ సిబ్బంది వెంటనే పందుల కుక్కల సంచారంపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**



**సైదాపూర్ జూన్ 17 ( పీపుల్స్ డైరీ)** కరీంనగర్‌జిల్లా సైదాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో పందులలతో పాటు కుక్కలు రెవిన్యూ కార్యాలయం ఆవరణలో సంచారం పై వివిధ పనుల నిమిత్తం తాసిల్దార్ కార్యాలయంలో భూముల రిజిస్ట్రేషన్ నూతన రేషన్ కార్డుల నమోదుతో పాటు తొలగింపు కోసం వస్తున్న ప్రజలకు రైతులకు ఒక్కసారిగా రెవిన్యూ కార్యాలయ ఆవరణలో పందుల సంచారం,కుక్కలు సంచారం చేయడంపై ఒక్కసారిగా ఆందోళనతోపాటు భయం పడుతూ రెవిన్యూ కార్యాలయం ఆవరణలో పందులు సంచరించడం ఏంటి అని వీటిని నివారించడం లే మా అని రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పందుల మరియు కుక్కల సంచారం ప్రభుత్వ కార్యాలయంలో లేకుండా చూడాలని అధికారులను మండల ప్రజలు డిమాండ్ చేశారు.

# భూ భారతి ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించుకోవచ్చు

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి**




**కోహెడ జూన్ 17(పీపుల్స్ డైరీ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్టం జరగకుండా ఉండేందుకు భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. కోహెడ మండలం లోని రామచంద్రాపూర్ గ్రామం లో డిప్యూటీ తహసీల్దార్ దేవేంద్ర ఆధ్వర్యంలో భూ సమస్య లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం రైతులకు గొప్పవరం అని ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఎల్లయ్య,మాజీ సర్పంచ్ శెట్టిసుధాకర్, బోయిని జయరాజు, ఏ ఎం సి డైరెక్టర్ దూలం శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బీనవేణి రాకేష్,హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆవులమహేందర్,నాయకులు బొబ్బల రమణా రెడ్డి,గ్రామ అధ్యక్షులు బత్తుల రాజు రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేకే గూడెం గిరిజన వాసులకు మంత్రి సీతక్క భరోసా

**అటవీశాఖ, పోలీస్ శాఖ, కెకె గూడెం వాసుల దాడి ఘటనపై మంత్రి సీతక్క విచారణ**

**కె కె గూడెం వాసులకు ఇంటి స్థలాలు వచ్చేలాగా తప్పకుండా న్యాయం చేస్తాము**

**మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా హామీ ఇచ్చిన మంత్రి సీతక్క**

**ఏటూరు నాగారం జూన్ 17 (పీపుల్స్ డైరీ)** కె కె గూడెం వాసులకు దాడులకు పాల్పడవద్దు, శాంతియుతంగా పోరాటం చేపట్టాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో మండలంలోని శంకరాజుపల్లి కే కే గూడెం వాసులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ అటవీ శాఖ, పోలీస్ శాఖ, కే కే గూడెం వాసులకు సోమవారం జరిగిన దాడి ఘటన పై స్పందించి మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లామని మంత్రి సీతక్క సంబందిత పై అధికారుల ద్రుష్టి కి తీసుకెళ్తున్నారని తప్పకుండ న్యాయం చేస్తారని హామీ ఇవ్వడం జరిగిందని, దాడులకు పాల్పడకూడదని, శాంతియుతంగా పోరాటం చేపట్టాలని తప్పకుండా ఇంటి స్థలాలు ఇప్పించే విధంగా సీతక్క చూస్తారని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే శాంతియుతంగా మాట్లాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా, మండల, గ్రామ నాయకులు, మహిళలు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# గిరిజన ఆదివాసులకు అండగా బిజెపి

**రాష్ట్ర గిరిజన అధికార ప్రతినిధి గుగులోతూ స్వరూప**

**ఏటూరునాగారం జూన్ 17 (పీపుల్స్ డైరీ)** మండల కేంద్రంలోనీ చల్పక సమీపంలో కే కే గూడెం నుమంగళవారం పర్యటించిన బిజెపి రాష్ట్ర గిరిజన అధికార ప్రతినిధి గుగులోతు స్వరూప మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి అక్కడ నివసిస్తున్న ఆదివాసులకు అండగా ఉండి ఇండ్లు కేటాయించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం వారి ఇళ్ళను ధ్వంసం చేసే విధంగా ఆలోచన చేయడం రాష్ట్ర ప్రభుత్వం యొక్క దుర్మార్గపు చర్య ఒక మన ములుగు నియోజవర్గంలో గిరిజన మహిళా మంత్రి అయి కూడా గిరిజలను పట్టించుకోకుండా ఇంతవరకు ఆ సంఘటన స్థలాన్ని పర్యటించకపోవడం గమనార్ధం వారిపై అక్రమ కేసులు పెడితే బిజెపి పార్టీ నుంచి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు ఈ విషయంపై జాతీయ ఎస్టీ కమిషన్ గారిని కలిసి విషయం తెలియజేస్తానని తెలిపారు దీనిలో గద్దల హరిబాబు వినుకోళ్ళు చక్రవర్తి గాడి చర్ల రాజశేఖర్ కర్ణ సంపత్ పరిదెల సమ్మన్న ఎలుక పెల్లి శ్రీను ఫెయ్యల రాకేష్ ఈక మహాలక్ష్మి పలక గంగ పడిదల సురేందర్ కుమ్మరి సత్యం బోడ రాజు పడిదల శ్రీను కర్నె ఆంజనేయులు దుర్గం దుర్గారావు బొల్లె శ్రీను పోరేడి వెంకన్న సుగుణ పడిదల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్న ఎస్ఐ తిరుపతి

**వీణవంక జూన్ 17( పీపుల్స్ డైరీ )** మండలం లోని కోర్కెల్ మానేరు వాగు నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టీ ఎస్ 02 యు బి 5042 నెంబరు గల ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు. స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని నెధురి రాజ్ కుమార్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
బుధవారం, 18 జూన్ 2025
సంపుటి : 15, సంచిక : 46


# ఏసీబీ వలలో జిహెచ్ఎంసి ఏఈ

## రూ. 1.20 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఏఈ

**మేడ్చల్ జూన్ 17( పీపుల్ డైరీ) :** జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ కార్యాలయంలో ఏ ఈ స్వరూప లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడింది. రామ్ రెడ్డి అనే కాంట్రాక్టర్ నుండి రూ. 1.20 లక్షల లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కాంట్రాక్టర్ బిల్లులు చెల్లించడానికి లక్ష ఇరవై వేల రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్టర్ ను ఒత్తిడి చేయడంతో కాంట్రాక్టర్ ఏసీబీ ని సంప్రదించారు. లంచం తీసుకుంటుండగా ఏఈ స్వరూపను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గతంలో కూడా ఏఈ స్వరూప పై కాంట్రాక్టర్లను లంచాల కోసం వేధింపులకు గురి చేసిన ఆరోపణలు ఉన్నాయి.

# ఎంపీ ఔదార్యంతో ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు



**ఖమ్మం, జూన్ 17 (పీపుల్స్ డైరీ) :** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఔదార్యం చూపి ఆటో డ్రైవర్ల కోసం ఖాకీ చొక్కాలను సిద్ధం చేయించారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో మంగళవారం పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ వివిధ అడ్డాల నుంచి తరలివచ్చిన ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మద్దినేని స్వర్ణకుమారి మాట్లాడుతూ... ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆటో డ్రైవర్లకు.. యూనిఫామ్ చొక్కాలను ఎంపీ సమకూర్చడం.. ఎంతో సంతోషకరమని అన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ... కార్మికులందరికీ ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీహెచ్. విప్లవ్ కుమార్, కార్పొరేటర్ దొడ్డా నగేష్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పరికిపల్లి శ్రీను, ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, సంఘం బాధ్యులు సిద్ధల నగేష్, తోట సైదులు, కే.మధు, ఏ.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌గా ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకతను చాటారు



**ఖమ్మం, జూన్ 17 (పీపుల్స్ డైరీ) :** జిల్లా కలెక్టర్ గా సుమారు ఏడాది కాలం పాటు విధులు నిర్వర్తించిన ముజమ్మిల్ ఖాన్ పాలనలో తనదైన ప్రత్యేకతను చాటుకున్నారని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న ముజమ్మిల్ ఖాన్‌ను ఖమ్మం లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డి మంగళవారం కలిసి ఆయన సేవలను కొనియాడుతూ బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి బదిలీ అయ్యేంత వరకు నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి

## గుత్తికోయ గ్రామాల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేసిన పోలీసులు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17 (పీపుల్స్ డైరీ) :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఓఎస్డి నరేందర్ సూచనలతో మంగళవారం టేకులపల్లి సిఐ టి.సురేష్ ఆధ్వర్యంలో ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని సింగారం, పెద్ద వెంకటాపురం గుత్తి కోయ గ్రామాలలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రొగ్రామ్ ను నిర్వహించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని, అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారికి భరోసా కల్పించారు. అలాగే తెలియని వ్యక్తులు తమ తమ గ్రామా లలోకి ప్రవేశిస్తే వారికి ఆశ్రయం కల్పిం చొద్దని టేకులపల్లి సిఐ సురేష్ సింగారం, వెంకటాపురం గుత్తికోయ గ్రామస్తులకు తెలియజేశారు. ఇటీవల వరుస ఎదురు కాల్పులు, అరెస్టుల వలన అసాంఘీక శక్తులు తమ రక్షణ కోసం చత్తీస్గడ్ ప్రాంతా నికి దగ్గరగా ఉన్న తెలంగాణలోని సరిహద్దు గ్రామాల్లోకి ప్రవేశించే అవకాశం ఉన్నందున గుర్తు తెలియని వ్యక్తులు, మావోయిస్టు సానుభూతిపరులు మీ గ్రామానికి మీ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు కనిపిస్తే స్థానిక పోలీసులకు లేదా 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, అట్టి సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారికి తగిన నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నూ అసాంఘిక వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని వారికి దూరంగా ఉండాలని తెలియజేశారు. యువత మంచిగా చదువుకొని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు సంపాదించాలని, క్రీడల్లో రాణించాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆళ్లపల్లి ఎస్సై ఎం.సోమేశ్వర్, టీజీఎస్పి సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**మేడ్చల్, జూన్ 17(పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ప్రభుత్వ వీఫ్ పట్నం మహేందర్రెడ్డి పంపి ణీ చేశారు. ఆర్ధికంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వానికి పెను భారమైన పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రగతి కోసం పథకాలు సంక్షేమ కార్యక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో అమలవుతాయని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని షామీర్పేట్ మండలంలోని ఎస్ ఎన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ లో మంగళవారం నిర్వహిం చిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ మల్కాజిగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లతో కలిసి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి లబ్దిదారుల కు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఛీఫ్ విప్ మాట్లాడు తూ ఆర్థిక భారం ఉన్న పేదల సంక్షేమం విడువమని, ఇచ్చిన హామీలను పక్కాగా నెరవేరు స్తామని అన్నారు. అన్ని పార్టీలక తీతంగా ఎంతో పెద్దఎత్తున ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్ర మానికి అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు హాజరు కావడంఈ కార్యక్రమాన్ని పండుగగా చేసుకోవడం ఎంతో హర్షనీయమన్నారు. జిల్లాలో మొత్తం 805 మంది లబ్ధిదారుల కు 8 కోట్ల 5 లక్షల 93 వేల విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఛీఫ్ విప్ పంపిణీ చేసారు. మేడ్చల్ మండలంలో 139 లబ్దిదారులకు రూ. 1,39,16,124 శామీర్ పేట్ మండలం లో 71 మంది లబ్దిదారులకు రూ.71,08,236 మూడుచింతలపల్లి మండలంలో 27 మంది లబ్దిదారులకు గాను రూ.27,03,13, కీసర మండలం లోని 136 మంది లబ్దిదారులకు రూ.1,36,15,776 కాప్రా జవహార్ నగర్ మండలానికి గాను 81 మంది లబ్దిదారులకు రూ.81,09,396 ఘట్కేసర్ మండలంలో 131 మంది లబ్దిదారులకు రూ.1,31,15,196, మేడ్‌పల్లి మండలానికి గాను 220 మంది లబ్దిదారులకు రూ. 2,20,25,520 విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, ఘట్కేసర్ తహసీల్దారు రజిని, కీసర తహసీల్దారు అశోక్, మూడుచింతపల్లి తహసీల్దారు నర్సింహారెడ్డి, కాప్రా తహసీల్దారు సుచరిత, మేడ్పల్లి తహసీల్దారు హసీన, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు

**మేడ్చల్, జూన్ 17 (పీపుల్స్ డైరీ):** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలను మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ గౌడ్ మేడ్చల్ లోని తన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ గౌడ్ శ్రీశైలం గౌడ్ కు గజమాల తో స్వాగతం పలికి కేక్ కట్ చేయించి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తన హయాంలో కుత్బుల్లాపూర్ ప్రాంతాన్ని అన్ని రంగా లలో అభివృద్ధి చేశారని, పేద బడుగు బలహీన వర్గాలకు బాసడిగా నిలిచారని కొనియాడారు. రానున్న రోజుల్లో ఉన్నత రాజకీయ పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు రాఘవేందర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్,శేఖర్ గౌడ్, ప్రకాష్ రెడ్డి,మున్సిపాలిటీ యూత్ అధ్యక్షుడు వంజరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారుల సమీక్ష

**మహబూబాబాద్, జూన్ 17 (పీపుల్స్ డైరీ) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డిఆర్డిఏ సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇప్పటికే ప్రొసిడింగ్ కాపీలను జారీ చేయడం జరిగిందని గ్రౌండింగ్ అయిన లబ్ధిదారులకు వెంటనే ముగ్గు పోసి మొదటి దశ పనులను ప్రారంభించాలని ఆయన ఆదేశించారు, పట్టణ ప్రాంతాల్లోని వార్డులలో ప్రత్యేక అధికారులు అసిస్టెంట్ ఇంజనీర్లు వేగంగా రౌండింగ్ చేసి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అన్నారు. నిర్మాణానికి కావలసిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వము నుండి కల్పించినందున, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్వయం సహాయక బృందాలలో సభ్యురాలుగా ఉన్న వారి ఆర్థిక స్తోమతను బట్టి వారికి బ్యాంకు లింకేజీల ద్వారా ఇంటి నిర్మాణం కోసం రుణాలు మంజూరు చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం స్పోర్ట్స్ స్కూల్ ఆఫ్ తెలంగాణ స్కూళ్లలో అడ్మిషన్ కి సంబంధించి వాల్ పోస్టర్ను అదనపు ఆవిష్కరించారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, హౌసింగ్ పీడీ రాజయ్య, జిల్లా స్పోర్ట్స్ అధికారి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



# ఉచితంగా ఈటీ వ్యాధి నివారణ టీకాలు అందజేయాలి



**మేడ్చల్, జూన్ 17 (పీపుల్స్ డైరీ) :** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో మంగళవారం గొర్రెలకు ఈటి వ్యాక్సిన్ ఇచ్చినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ కురుమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ఈ వ్యాక్సిన్ సంవత్సరంలో రెండుసార్లు గొర్రెలకు వేయించాలని అన్నారు. ఈ సీజన్లో కొత్తగా వచ్చే గడ్డి ఆరి పోయి న గడ్డిని తినడం వలన బలంగా ఉన్న గొర్రెలు గడ్డితిని చనిపోతాయని కనుక తప్పనిసరిగా వ్యాక్సిన్‌ను గొర్రెలకు ఇవ్వాలన్నారు. అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎక్కల దేవి కొమురయ్య మాట్లాడుతూ గొర్రెలకు ప్రభుత్వం ఉచితంగా అందజేయాలని ఈ టీ(చిటిక రోగం) వ్యాధి నిరోధక టీకాలు ప్రతి సంవత్సరం జూన్ నెల అక్టోబర్ ఈ రెండు నెలలో ఈ టీకా వెయ్యాలని నట్టలమందులు సంవత్సరంలో నాలుగు సార్లు జనవరిలో ఏప్రిల్ జూలై అక్టోబర్ మాసంలో నట్టల మందు తాగిపించాలి ప్రభుత్వం రెండు సంవత్సరాల నుండి ప్రభుత్వం నటల మందు పంపిణీ చేయక గొర్రెల పెంపకం దారులు ప్రైవేట్ షాపులలో కొనుకుంటున్నారు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నట్టల మందును పంపిణీ చేయాలని జీవాలకు ఉదయం పూట మందల వద్దనే ప్రభుత్వం వైద్యం ఉచితంగా అందించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శోభారాణి, శ్రీనివాస్, గణేష్ గ్రామ సొసైటీ అధ్యక్షులు మామిండ్ల ఆనంద్, కార్యదర్శి ఎర్రోళ్ల అశోక్, ఎర్రోళ్ల శ్రీకాంత్, పెరుగు బిక్షపతి, ఎర్రోళ్ల మల్లేష్, మండే కృష్ణ, మామిళ్ళ రమేష్, కాటికి శ్రీధర్ పాల్గొన్నారు.

# సాఫీగా రేషన్ బియ్యం పంపిణీ

**3 లక్షల 3 వేల 596 మంది రేషన్ కార్డులకు అందిన మూడు నెలల రేషన్**

**జూన్ 30 వరకు రేషన్ షాపులలో రేషన్ బియ్యం పంపిణీ**

**ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్‌లో రేషన్ షాపులను తనిఖీ చేసిన డిసిఎస్ఓ**

**ఖమ్మం, జూన్ 17 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల రేషన్ పంపిణీ ప్రక్రియ సాఫీగా జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ లో రేషన్ షాపులను డిప్యూటీ తహసిల్దార్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ నెలలో 3 నెలల రేషన్‌ను రేషన్ కార్డుదారుల కు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని, దీని కోసం మన జిల్లాకు 21 వేల 915 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం స్టాక్ వచ్చిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 4 లక్షల 15 వేల 904 రేషన్ కార్డులకు ఇప్పటి వరకు 3 లక్షల 3 వేల 596 రేషన్ కార్డులకు రేషన్ షాప్ ల నుంచి మూడు నెలల రేషన్ అందిందని అన్నారు. రేషన్ బియ్యం సరఫరా అంశంలో అప్రమత్తంగా ఉండాలని, అక్రమ బియ్యం రవాణా జరగకుండా ఉండేందుకు అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో, ఆర్డిఓ ల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని అన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్లు చేపట్టిన తనిఖీలలో భాగంగా ఖమ్మం అర్బన్, పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి, ఏన్కూరు, తల్లాడ మండలాల్లో ఇప్పటి వరకు 5 అక్రమ బియ్యం రవాణాదారులపై 6ఏ కేసులు నమోదు చేసి 7 లక్షల 29 వేల రూపాయల విలువ గల 213 క్వింటాళ్ల సన్న బియ్యంతో పాటు 12 లక్షల 50 వేల రూపాయల విలువ గల 3 వాహనాలను సీజ్ చేశామన్నారు. రేషన్ డీలర్లు రేషన్ కార్డుదారులకు మూడు నెలల బియ్యం సక్రమంగా అందించాలని, జూన్ 30 వరకు అన్ని రేషన్ షాపులు తెరిచి ఉంచి బియ్యం పంపిణీ చేయాలని, రేషన్ కార్డుదారులు తప్పని సరిగా తమ రేషన్ తీసుకుని వెళ్లి సన్నబియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం బయట అమ్మితే రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని, అలాగే కొన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com